# సూర్య

17వ వసంతంలోకి

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం | 21 డిసెంబరు 2023 | పేజీలు 11


### అసత్యాల కాలవను

# ప్రజలు నమ్మరు

### ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



రాయదుర్గం టౌన్ న్యూస్ :

అబద్ధాలు అసత్యాలు ప్రచారం చేస్తున్న మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులను ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితుల్లో లేరని ప్రభుత్వ విప్ కాపు రామచంద్ర రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నాపై ఎన్నో ఆరోపణలు చేస్తున్నాడు , కాల్వఅన్నీ తెలిసి కూడా కావాలని నాపై లేనిపోని ఆరోపణలు చేయడం అనేది ఒక లుచ్చ కూడా చేయరాని పని కాదా అని అడుగుతున్న నేను కొన్న ప్లాటును ధైర్యంగా నా పేరు తోనే రిజిస్టర్ చేయించుకోవడం జరిగింది, దానికి కారణం నేను పన్నులు చెల్లించిన డబ్బును,బ్యాంకు ద్వారా చెల్లించి ప్లాటుని కొని నా పేరుతోనే రిజిస్టర్ చేయించుకున్నాను. రిజిస్టర్ అయినటువంటి పత్రంలోనే నా బ్యాంకు అకౌంట్ నెంబరు,డబ్బులు చెల్లించడానికి వాడిన చెక్కు నంబరు, ఆ డబ్బులు ప్లాటు అమ్మిన వారికి జమ అయినటువంటి వారి బ్యాంకు అకౌంట్ నెంబరు అన్నీ కూడా పూర్తి వివరాలు రాయడం కూడా జరిగింది. ఈ వివరాలు అన్నీ క్రయ పత్రంలో ఉండి కూడా, కాలవ శ్రీనివాసులకు

మిగతా 3లో

### అభివృద్ధి ఇలాగే సాగాలంటే

# మళ్లీ పద్మమ్మే రావాలి..

నా జీవితం నియోజకవర్గ ప్రజలకే అంకితం

సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా అడుగులు



- సమస్య ఎక్కడ ఉన్నా నేను ఉన్నానంటూ భరోసా
- ఎక్కడికక్కడ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం
- ఆమె నమ్మిన సిద్ధాంతానికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న నిజమైన లీడర్
- లోకలైజేషన్ ద్వారా నియోజకవర్గంలో 45 చెరువులకు నీరు

నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

రాజకీయాల్లో ఆమె ఓ సంచలనం..
ఆరంగ్రేటం నుంచి అలుపెరుగని పయనం..
రమ్మని పిలుపు ఇస్తే జన ప్రభంజనం..
ప్రజల మనస్సుల్లో సుస్థిరస్థానం..
నిత్యం ప్రజలతో మమేకం..
కష్టాలు తీరుస్తానంటూ
అన్ని వర్గాలకు అభయం..
తమ బాధలు తీర్చడానికే
వచ్చిందని గ్రామస్తుల్లో
నమ్మకం..



నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేసిన పద్మావతి

గార్లదిన్నె మేజర్ న్యూస్ :

కష్టమని వచ్చేవారి వెన్నంటే ఉంటూ.. నిరుపేదలకు నిత్యం అండగా నిలుస్తూ.. ప్రజలకు నేనున్నాననే భరోసా కల్పిస్తుంటే ఆమె వైపే అందరి చూపు ఉండటంతోనే నియోజకవర్గం ప్రజలకు జొన్నలగడ్డ పద్మావతి ఆత్మబంధువుగా నిలుస్తున్నారు. పార్టీలకు అతీతంగా ఎవరికి కష్టమొచ్చినా ఆమె ఉందని నమ్మకంతో ప్రతిరోజు సింగనమల నియోజకవర్గం ప్రజలు కు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఇంటి తలుపులు పార్టీలకు అతీతంగా తడుతూ ఉండటం విశేషం.

మిగతా 4లో

### అనంతలో చోరీ ఘటన

# ఛేదింపు

- రూ. 46,55,723/- నగదు.. ఘటన జరిగిన 12 గంటల్లోనే బట్టబయలు చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్:

అనంతపురంలోని సి ఎం ఎస్ ఇన్ఫోసిస్టమ్ లిమిటెడ్ కంపెనీలో కస్టోడియన్/ఏజెంట్‌గా పని చేస్తున్న పోతులరాజును నిర్బంధించి కళ్లలో కారం కొట్టి, కాళ్లు చేతులు కట్టేసి రూ.46, 55,723/- నగదు ఎత్తుకెళ్లారని సదరు కంపెనీ ప్రతినిధి శ్రీనివాసులు అనంతపురం ఒన్ టౌన్ లో ఫిర్యాదు చేశారు.

**నేపథ్యం:** ప్రస్తుతం అరెస్టయిన నిందితుల్లో సాకే పోతులరాజు అనంతపురంలోని సి ఎం ఎస్ ఇన్ఫో సిస్టం లిమిటెడ్ కంపెనీలో మూడు సం., నుండి కస్టోడియన్/ఏజెంట్ గా పని చేస్తున్నాడు. సదరు కంపెనీ కాంటాక్ట్ ప్రకారం అనంతపురము నగరం లోని చోళ మండలం ఫైనాన్స్, ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్, ఆదిత్య బిర్లా ఫైనాన్స్, ఎల్ఐసి.. మొదలగు బ్యాంకింగ్ మరియు ఫైనాన్స్ కంపెనీల నుండి కలెక్షన్ అయిన నగదును వారి వద్ద నుండి తీసుకొని వారి అక్కౌంట్ వున్న బ్యాంక్‌లలో జమ చేసి వారికి రిసిప్ట్ ఇస్తుంటారు. అంతేకాకుండా వివిధ బ్యాంకులైన కరూర్ వైశ్యా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, యాక్సిస్, ఐసిఐసిఐ, ఐడిబిఐ మొదలగు బ్యాంకుల నుండి కూడా నగదును తీసుకొని సదరు బ్యాంక్ ఏటీఎం లలో క్యాష్ లోడింగ్ చేస్తుంటారు. ఈక్రమంలో పోతులరాజు

మిగతా 2లో

### రాజకీయ నాయకుల

# దౌర్జన్యం



దాడిలో గాయపడిన కిష్టయ్య

శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం నామాలలో రాజకీయ పార్టీ నాయకులు భూ యజమానులపై దాడికి పాల్పడి అన్యాయం అక్రమానికి దిగారు. నామాల గ్రామానికి చెందిన కురువ పెద్దక్కకు 1986వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమిని అందించింది. ఈ అంశానికి సంబంధించి ఈనెల 18న సూర్య దినపత్రికలో కథనం ప్రచురితమవడంతో పోలీసులు చొరవ చూపి తమ ప్రొటెక్షన్ తో భూమిలోకి వెళ్ళమని సూచించారు.

- నామాలలో భూ యజమానులపై రాజకీయ నాయకులు దాడి
- రాజకీయ కోణం సంతరించుకున్న భూ వివాదం
- దాడికి పాల్పడిన వారే బాధితులపై ఫిర్యాదు .. ఇదేమి అన్యాయం?
- కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా..పోలీసుల ప్రొటెక్షన్ ఉన్నప్పటికీ దాడి చేయడం హేయమైన చర్య




అనంతపురం, మేజర్ న్యూస్

దీంతో భూ యజమానులైన కురువ పెద్దక్క ఆమె భర్త కురువ కిష్టయ్య బుధవారం ఉదయం తమ భూమిని చదును చేసేందుకు జెసిబి తో భూమిలోకి వెళ్ళగా అక్కడ పనులు చేసుకుంటున్నారు.

దీంతో అదే గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్ రెడ్డి, బుర్ర కృష్ణారెడ్డి, బుర్ర వెంకటరామిరెడ్డి, బి రామన్న, రమాదేవి లు బుధవారం ఉదయం ఒక్కసారిగా ఆమె భర్తపై రాళ్లు కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. తమపైనే వార్తలు రాయిస్తావా పోలీసుల బందోబస్తుతో భూమిలోకి దిగేందుకు ఎంత ధైర్యం నీకు అంటూ బెదిరింపు ధోరణితో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో కిష్టయ్యకు తీవ్ర

04




## నేడే జననేత జన్మదిన వేడుక

### -రక్తదాన శిఖరం తరలిరావాలని అభిమానులకు పిలుపు



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ప్రియతమ నాయకుడు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు డిసెంబర్ 21వ తేదీ నాడు ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న విషయం మీకు తెలిసిందే. అదే విధంగా ఈ సంవత్సరం కూడా ఈనెల 21వ తేదీ గురువారం ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కాలేజీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మీతోపాటు వైస్సార్సీపీ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సూర్యనారాయణ సతీమణి గంగావతి కూతురు అంజు కొడుకు మోక్షిత్ 8వ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాకు ఎంతో సంతోషంగా ఉందని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు ఆశీర్వదించారు.

## అంగన్వాడి కార్యకర్తలకు మద్దతు తెలిపిన రైస్ సంఘం నాయకులు



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద గత పది రోజులుగా వివిధ డిమాండ్లతో అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు హక్కు సాధనకై నిరవధిక దీక్షను ప్రారంభించారు. ఇందుకు బుధవారం మండల రైతు సంఘం నాయకులు సూర్యనారాయణ, నాగమణి రెడ్డి సిపిఐ నారాయణస్వామి వారికి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల గత పది రోజులుగా దీక్షిత్ చేపడుతున్న ప్రభుత్వానికి ఏ మటుకు చీమకుట్టినట్లు లేదని వారు తెలిపారు. వెంటనే వారు డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మురిడిలో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే కాపు



డి.హిరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మురిడి గ్రామము నందు గత నెలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి దృష్టికి వచ్చిన సమస్యలో భాగంగా త్రాగునీరు కోసం ప్రజలు అందరు కలిసి త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని ప్రజలు తెలియజేశారు. గత 5రోజులు క్రితం కాపు రామచంద్రారెడ్డి ఆదేశాలు మేరకు గ్రామం నందు కొత్తగా త్రాగునీటి కోసం బోరు వేయడం వల్ల నీరు పుష్కలంగా పడ్డాయి. ఆ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ బుధవారం మోటార్ ఏర్పాటు చేసి కాపు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. మురిడి ప్రజలు, కాలనీ వాసులు కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన ఆయు ఆరోగ్యంతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ భోజరాజు నాయక్, మండల వైసీపీ కన్వీనర్ ఎం వన్నూర స్వామి, అనంతపురం జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పులుకుర్తి చంద్ర, మురిడి ఆలయ దేవస్థానం ధర్మకర్త పద్మనాభరెడ్డి, మండల సర్పంచులు హనుమపురం శివరాం రెడ్డి, ఎంపిటిసి కళ్లెం సురేష్, శివలింగ, గోవిందా, హరి స్వామి, హొటల్ సందీప్, ఈశ్వర్ రెడ్డి మురుడి, సర్పంచ్ గంగప్ప, వైసిపి గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటర్లు, గ్రామ ప్రజలు దళితదులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం దేవాదాయ కమిషనర్ విజయవాడ ఉత్తర్వులు మేరకు తనిఖీ అధికారి రాణి, ఆలయ అధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో కుండి లెక్కించారు. ఈ హుండీ ఆదాయం పది నెలలకు గాను రూ.1,86,922లు వచ్చినది. అనంతరం ఆలయ అధికారి మాట్లాడుతూ కేవలం ఈ ఆదాయం 10నెలలకు వచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర శర్మ డి చంద్రమౌళి, భక్తాదులు టి ప్రవీణ్ శర్మ, కుమ్మర ఓబులేష్, బోయ మల్లికార్జున, ప్రవీణ్ కుమార్, హరినాథరావు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సంజీవని.. ఆరోగ్యశ్రీ

- సీఎం జగన్ నాయకత్వంలో విప్లవాత్మక మార్పులు
- ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపు
- కర్ణాటక, తెలంగాణ, తమిళనాడులోనూ వైద్య సేవలు
- ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- ప్రతి ఒక్కరూ ఫోన్లో ఆరోగ్యశ్రీ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి
- జనవరి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష
- అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ ప్రారంభం
- డీఎంహెచ్ఓ డాక్టర్ బి.దేవితో కలిసి ఆరోగ్యశ్రీపై అవగాహన



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం పేదల పాలిట సంజీవని అని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో నాలుగున్నరేళ్లుగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. బుధవారం నగరంలోని 2వ రోడ్డులో డీఎంహెచ్ఓ డాక్టర్ బి.దేవితో కలిసి ఆరోగ్యశ్రీ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్త ఫీచర్లతో కూడిన స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద గతంలో రూ.5 లక్షల వరకు మాత్రమే పరిమితి ఉండేదని, కానీ నేడు రూ.25 లక్షల వరకు పెంచినట్లు చెప్పారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగానే ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని.. ఏ కష్టం రాకూడదన్న ఉద్దేశంతో ఆరోగ్యశ్రీని మరింత మెరుగు పరిచినట్లు చెప్పారు. మహానేత వైఎస్ఆర్ మానసపుత్రిక ఆరోగ్యశ్రీ పథకం అని అన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొస్తే.. ఆ తర్వాత అన్ని రాష్ట్రాలు అమలు చేసిన పరిస్థితి వచ్చిందన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప మానవతావాదిగా పేరు సంపాదించుకుంటున్నారని కొనియాడారు. ఇప్పటికే తొలి విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు చేపట్టామని, జనవరిలో రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, వీటిని వైద్య సిబ్బంది, వలంటీర్లు ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని సూచించారు. లబ్ధిదారులకు దిక్సూచిలా పనిచేసే ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరు తమ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. వైద్యం కోసం ఏ పేదవాడు అప్పులపాలు కాకూడదనే తాపత్రయంతో గతంలో ఎప్పుడూ, ఎవరూ చూడనంతగా మార్పులు తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని చెప్పారు. చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ పథకం నిర్వీర్యంగా మారితే జగన్ సీఎం అయ్యాక ఆరోగ్యశ్రీలో చాలా విప్లవాత్మక మార్పులు జరిగాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద మన రాష్ట్రంలోని 2,309 ఆస్పత్రులే కాకుండా హైదరాబాద్‌లోని 85 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఎంప్యానల్ చేసినట్లు తెలిపారు. బెంగళూరులో 35 ఆస్పత్రులు, చెన్నైలో 16 ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుతాయని చెప్పారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, నగర పాలక సంస్థ సెక్రటరీ సంగం శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, కార్పొరేటర్లు శాంతిసుధ, ఇసాక్, టీవీ చంద్రమోహన్‌రెడ్డి, శేఖర్‌బాబు, బాలాంజినేయులు, సైఫుల్లా బేగ్, సంపంగి రామాంజినేయులు, కో ఆప్షన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు వీరా రామకృష్ణారెడ్డి, చింతకుంట మధు, వైసీపీ క్లస్టర్ అధ్యక్షుడు మధుసూదన్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, వైసీపీ నేతలు దాదా ఖలందర్, తానిషా, రవీంద్రారెడ్డి, జావీద్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో చోరీ ఘటన ఛేదింపు

మొదటి పేజీ తరువాయి

వద్ద పెద్ద మొత్తములో నగదు లావాదేవీలు గుర్తించిన తన స్నేహితులు అయ్యావారిపల్లి ఖలీల్ బాష, సయ్యద్ జబిఉల్లా ఇద్దరి డబ్బులపై ఆశ ఎక్కువై, ఎలాగైనా పోతులరాజు బ్యాంకుల/ఫైనాన్స్ కంపెనీ ల వద్ద తెచ్చే నగదును కాజేయాలని నిర్ణయించుకున్నారు. తన మిత్రుడు అయిన పోతులరాజుతో పెద్ద మొత్తములో నగదు తెస్తున్నపుడు మాకు చెప్పమని... ఆసమయంలో మేము వచ్చి నీ కళ్ళలో కారము పొడి చల్లి, నీ మూతికి ప్లాస్టర్ వేసి, నీ చేతులు కట్టేసినట్లు సృష్టించి నీ వద్ద నుండి మేము నగదు దొంగలించుకొని పోతామని, మీ ఆఫీసు వారికి ఇదే విషయము చెప్పు వారికి ఎలాగో ఇన్సూరెన్స్ వస్తుంది కాబట్టి వారు ఏమి పట్టించుకోరు అని చెప్పి ఒప్పించారు. పథకం ప్రకారంమంగళవారం పోతులరాజు వారి కంపెనీ ఆదేశాల మేరకు ఉదయము సుమారు 11.30 గంటల సమయములో స్థానిక సుబాష్ రోడ్ నందు గల ఎల్ఐసి ఆఫీసు వద్దకు వెళ్ళి రూ.46,55,723/- నగదు తీసుకొని ఎల్ఐసి వారి అక్కౌంట్ లో జమచేయుటకు ఐడిబిఐ బ్యాంక్ కు వెళుతూ తన స్నేహితులకు సమాచారము చేరవేశాడు. అందులో నుండి రూ.23,00,000/- ల నగదును స్థానిక బోయగేరికి వెళ్లి తన స్నేహితుడు అయిన బొల్లమ్ వెంకట రామారావుకు అప్పగించాడు. అందులో రూ. 3 లక్షలు ఫ్రీగా తీసుకుని రూ. 20 లక్షలు మాత్రమే తర్వాత వెనక్కి ఇవ్వమని పోతులరాజు చెప్పాడు. అనంతరం పథకంలో భాగంగా అయ్యావారిపల్లి ఖలీల్ బాష మరియు సయ్యద్ జబీఉల్లా ఇద్దరు ఐడిబిఐ బ్యాంక్ వద్దకు వెళ్లారు. మూడవ అంతస్తులో ఉన్న ఐడిబిఐ బ్యాంకు పై అంతస్తు కన్స్ట్రక్సన్ లో ఉండటంతో పోతులరాజును అక్కడికి తీసికెళ్లి కళ్ళలో కారం పొడి చల్లారు. మూతికి ప్లాస్టర్ వేసి, చేతులు కట్టేసి అతని దగ్గర ఉన్న మిగితా రూ. 23 లక్షల నగదును తీసుకుని పరారయ్యారు. ఆ తర్వాత తనను బంధించి కళ్లలో కారం చల్లి, కాళ్లు చేతులు కట్టేసి ప్లాస్టర్ వేసి తను వద్దనున్న డబ్బును దొంగలు ఎత్తుకెళ్లారని వీడియో కాల్ ద్వారా పోతులరాజు నాటకం ఆడాడు.

**అరెస్టు ఇలా:** జిల్లా కేంద్రంలో పట్టపగలు జరిగిన ఈ ఘటనను జిల్లా ఎస్పీ. కేకేఎన్ అన్బురాజన్, సీరియస్‌గా పరిగణించారు. ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురము అర్బన్ డి.ఎస్.పి జి. ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప, సిసిఎస్ సి.ఐ జి.టి నాయుడు, ఎస్సై సుధాకర్ యాదవ్, హెడ్ కానిస్టేబుళ్లు ఫరూక్ , భాస్కర్, గౌస్ పీరా, తిరుమలేష్, అశ్వర్థ, కానిస్టేబుళ్లు దాస్, మహమ్మద్,యాసర్, ఆసిఫ్, మురళీలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిఘా వేశారు. ఈ క్రమంలో రాబడిన సమాచారం మేరకు బుధవారం ఉదయము 11.30 గంటల సమయములో స్థానిక గుత్తి రోడ్ నందు గల కే టీ ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర అరెస్టు చేశారు. **ప్రశంస :** ఘటన జరిగిన 12 గంటల్లోనే ఛేదించిన అనంతపురము అర్బన్ డి.ఎస్.పి జి. ప్రసాద రెడ్డి పర్యవేక్షణలోని అనంతపురము 1 టౌన్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రెడ్డప్ప, సిసిఎస్ సి.ఐ జి.టి నాయుడు, ఎస్సై సుధాకర్ యాదవ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## బ్రాహ్మణుల అభివృద్ధి కోసం ఎంపీ తలారి రంగయ్య సేవలు అభినందనీయం

### కళ్యాణదుర్గం బ్రాహ్మణుల సంఘం నాయకులు ఎల్ఐసి మురళి



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం పట్టణంలోని వివిధ సామాజిక వర్గ ప్రజలతో పాటు పూర్తిగా వెనుకబడిన బ్రాహ్మణ వర్గాలను గుర్తించి వారి సమస్యలపై పట్టణంలోని బ్రాహ్మణ స్మశాన వాటికకు కోసం కృషిచేసిన ఎంపీ తలారి రంగయ్య ను ప్రత్యేకంగా అభినందిస్తూ పట్టణ బ్రాహ్మణుల సంఘం ప్రకటనలు తెలియజేస్తూ కళ్యాణదుర్గంలోని బ్రాహ్మణ స్మశాన వాటికలు, స్నానపు గదులు, బోరుబావి, మోటర్ విద్యుత్ లైన్ రేకుల షెడ్లు వంటి పలు రకాల సదుపాయాలు కల్పించే విధంగా కృషి చేయడం అభినందనీయమని ఎంపీ తలారి రంగయ్య నిధుల కోటాలో 8 లక్షలతో కూడిన వివిధ సౌకర్యాలతో బ్రాహ్మణుల కు కృషి చేయడం పట్ల బ్రాహ్మణుల సంఘం తరపున ఎంపీ రంగయ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా బ్రాహ్మణుల సంఘం నాయకులు ఎల్ఐసి మురళి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రహరీ గోడకు పలు సౌకర్యాలను కల్పించే విధంగా స్థానిక నాయకులు ఎల్ఐసి మురళి ఎంపీ రంగయ్య తో చరవాణిలో తెలియజేసినప్పటికీ ఆయన సానుకూలంగా స్పందిస్తూ బ్రాహ్మణులకు సంబంధించిన సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీ రంగయ్య సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు బ్రాహ్మణులు తాలూకా అధ్యక్షులు పోస్ట్ రాజేష్, తాలూకా నాయకులు బసవరాజు, నరేంద్ర, కోడి పల్లి వెంకటేశ్వరరావు తదితర బ్రాహ్మణ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అసత్యాల కాలవను ప్రజలు నమ్మరు

మొదటి పేజీ తరువాయి

తెలిసి కూడా దుర్మార్గంగా అడ్డంగా ఆరోపణలు చేయడం ఆడంగి వ్యవహారమే అన్నారు. పచ్చ దొంగల్లాగా ఆడంగి వెధవల్లాగా బినామీ పేర్లతో నేను కొనలేదు, బ్యాంకు ద్వారా డబ్బులు చెల్లించి నా స్వంత పేరుతోనే ప్లాటుకొని నా పేరుతోనే రిజిస్టర్ చేయించుకున్నాను ఇందులో తప్పు ఏమీ లేదన్నారు.ఈ మధ్యకాలంలో కాలవ శ్రీనివాసులకు పూర్తిగా మతి భ్రమించింది. ఎన్నికలు దగ్గరకు వస్తున్న కొద్దీ ఓటమి భయంతో వణికిపోతున్నాడు, చంద్రబాబు నాయుడు అనే దొంగ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి కూడా రాయదుర్గానికి ఏమి చేయలేదు, 15 సంవత్సరాలపాటు తెలుగుదేశం పార్టీకి చెందిన వారే ఎమ్మెల్యేలుగా ఉండి కూడా మన రాయదుర్గానికి ఏమీ చేయలేదు, కాలవ శ్రీనివాసులు అనే లుచ్చా ఐదు సంవత్సరములు మంత్రిగా ఉండి కూడా ఈ మన రాయదుర్గానికి ఏమీ చేయలేకపోయాడు. మన రాయదుర్గం ప్రజల దృష్టిలో ఇతడు అసమర్థుడిగా, చేతకాని వాడిగా, వెధవగా మిగిలిపోయాడు కాబట్టి ప్రజల్లో చంద్రబాబు అన్నా,తెలుగుదేశం పార్టీ అన్నా, కాలవ శ్రీనివాసులు అన్నా పూర్తిగా నమ్మకం పోయింది. కాలవ శ్రీనివాసులు అంటే దోపిడీ, దోపిడీ అంటే కాల్వ శ్రీనివాసులు అనేటువంటి విషయం ప్రజలకు పూర్తిగా అర్థమయిపోయింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి చేతకాని తెలుగుదేశం దద్దమ్మలను ప్రజలు ముఖం మీద ఉమ్మేస్తారు అన్న భయంతో ప్రజల దృష్టి మళ్లించడానికి నాపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. నన్ను ఎదుర్కోవడానికి చేతకాక పసలేని ఆరోపణలు చేయడం ఆడంగితనం కాక మరేమీ కాదు.దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. మన దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి కూడా ఏ ఐదు సంవత్సరాల లో జరగలేనంత అభివృద్ధిని నా ఐదు సంవత్సరాలలో చేసి చూపించాను, కరోనా కష్టకాలంలో కూడా ప్రజలకు అండగా నిలబడ్డాం. తెలుగుదేశం పార్టీ వారిని మీరు ఏమి చేశారో అని అడిగితే చెప్పడానికి చూపించడానికి ఏమి లేదు , కరోనా లాంటి కష్ట సమయంలో రాయదుర్గం నుండి ఎందుకు పారిపోయారని అడిగితే చెప్పడానికి సమాధానం లేదు అలాంటి దొంగలు ప్రతి దినం ఏదో ఒక ఆరోపణ చేస్తూ ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు తప్ప అంతకన్నా ఏమీ లేదని తెలియజేస్తున్నాను. కాల్వ శ్రీనివాసులులాంటి వెధవలని దుర్మార్గులని చేతకాని దద్దమ్మలని నమ్మవద్దు అని రాయదుర్గం ప్రజలను ఆయన కోరారు.

## బెలుగుప్ప తాండలో అంగన్వాడి సెంటర్ తాళాలు పగులగొట్టిన అధికారులు



**బెలుగుప్ప న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధిలోని బెలుగుప్ప తండా లో తాళం వేసిన అంగన్వాడి సెంటర్ ని సందర్శించిన అధికారులు తాళాలు పగలగొట్టి పంచనామ నిర్వహించి అంగన్వాడి సెంటర్ ను ప్రారంభించారు, బుధవారం బెలుగుప్ప తండాలోతాహసిల్దార్ ఓబులేష్, ఎంపీడీవో రామచంద్ర, సర్పంచ్ సాలి భాయి ఐసిడి ఎస్ సూపర్వైజర్ సురేఖ,పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మహిళా కానిస్టేబుల్ వహీదా, విఆర్ఓ, సచివాల ఉద్యోగులతో కలిసి అంగన్వాడి సెంటర్ కు వేసిన తాళలను పంచనామ నిర్వహించి, పగలగొట్టి ప్రారంభించారు అంగన్వాడి సెంటర్లో ఉన్న చిన్నారులు పక్కనే ఉన్న పాఠశాలలో భోజనం వడ్డించారు మండలంలో అంగన్వాడి సెంటర్లను అన్నిటిని తెరిపించి యధావిధిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నట్లు ఎంపీడీవో రామచంద్ర తెలిపారు.



## డ్రిప్పు పరికరాలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామ సమీపంలో ఉన్న భాస్కర్ రెడ్డికి చెందిన పొలంలో గుర్తుతెలియని వ్యక్తులు డ్రిప్పుకు సంబంధించిన పరికరాలను ధ్వంసం చేశారని కౌలుదారుడు తిప్పేస్వామి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాలు భాస్కర్ రెడ్డి చెందిన 12 ఎకరాల పొలంను కౌలుకు తీసుకుని మొక్కజొన్న సాగు చేస్తున్నానని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి డ్రిప్పు పరికరాలను (గేటు వాలువలు ఫిల్టర్లను) ధ్వంసం చేశారని, ఉదయం వెళ్లి చూడగా డ్రిప్పు పరికరాలను ఎవరో పగలగొట్టారని తెలుసుకొని పోలీసులు తెలపడం జరిగిందని అంతేగాక ఆగస్టు నెలలో కూడా ఇలాగే గుర్తుతెలియనీ వ్యక్తులు డ్రిప్పు వైర్లను నష్టపరిచారని ఈ విషయంపై అప్పుడు కూడా ఫిర్యాదు చేశానని కావున నాకు న్యాయం చేయాలని కౌలు దారుడు తిప్పేస్వామి ఎస్సై శివా కు ఫిర్యాదు చేయడం జరిగింది.

## వంకదారు రామకృష్ణయ్యను కలిసిన డా పత్తి హిమబిందు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రముఖ ఆర్యవైశ్యులు అపర దానకర్ణులు ఎన్నో ఎన్నెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేసి మరియు ఇంకా చేస్తూనే ఉన్న శ్రేష్టిశ్రీ వంకదారు రామకృష్ణయ్య బుధవారం 100 సంవత్సరములు పూర్తి చేసుకొని 101వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భములో అనంతపురం టిడిపి డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు వారి స్వగృహములో ఆయనను కలిసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. అలాగే వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# 26 నుంచి "ఆడుదాం ఆంధ్ర" క్రీడా పోటీలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఈనెల 26 నుంచి జిల్లాలో ప్రారంభం కానున్న "ఆడుదాం ఆంధ్ర " క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి అధికారులందరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం తాడేపల్లి నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా క్రీడా సాధికారత అధికారి ఉదయభాస్కర్, గ్రామ ,వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ శివారెడ్డి, డిపిఓ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ఆనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం గురించి అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. క్రీడల పట్ల అవగాహన చర్యలు చేపట్టాలని,ముఖ్యంగా క్రీడల్లో మహిళా క్రీడాకారులకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, ఖో ఖో,షటిల్, వాలీబాల్ ,క్రికెట్ లాంటి ఐదు అంశాలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని తెలిపారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వం వస్తుందని అలాగే అందరికీ ఆరోగ్యం పై అవగాహన కల్పించినందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని 544 గ్రామ, వార్డు సచివాలయంలో సుమారు 1,50,836 మంది క్రీడాకారులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించాలని తెలిపారు. జిల్లాలో 502 క్రీడా మైదానాలను గుర్తించడం జరిగిందన్నారు. 540 మంది వాలంటీర్లకు ఈ ఐదు క్రీడల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని, అలాగే ఆన్లైన్ స్కోరింగ్ కు సంబంధించి 1632 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు అంపేరింగ్ లో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకోవాలని, క్రీడాకారులకు నాణ్యమైన కిట్స్ అందజేయాలని సూచించారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రతి ఆటకు సంబంధించి కనీసం రెండు జట్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సమన్వయ సహకారాలతో సంబంధిత అధికారులందరూ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలోని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు , నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రేక్షకులను మరియు క్రీడాకారులను సమన్వయం చేసి సమీకరించాలని తెలిపారు. ఈ నాలుగు రోజుల్లో ఈ ప్రక్రియకు సంబంధించిన పనులన్నీ పూర్తి కావాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన కిట్స్ పూర్తిస్థాయిలో చేరాయో లేదో తెలుసుకోవాలన్నారు. ఆయా క్రీడలకు రెఫరీలుగా వ్యవహరిస్తున్న వారు క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. మండల గ్రామస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు.

## గ్రామ ప్రజల అంగీకారం లేకుండా... సూర్య దేవాలయాన్ని విలీనం చేయడం తగదు

### బూదగవి సూర్యనారాయణ సేవా సమితి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** చారిత్రాత్మక ప్రసిద్ధ బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయ నిర్వహణ వివాదం కోర్టులో ఉండగా దేవదాయ శాఖ అధికారులు తమ పరిధిలోకి తీసుకుంటూ ఉత్తర్వులు జారీ చేయడం కుట్రపూరితనమని, వారి చర్యలు కోర్టు ధిక్కరణ కిందకు వస్తాయని సూర్యనారాయణ సేవా సమితి ప్రతినిధి చిరంజీవి తెలిపారు. బుధవారం సూర్యనారాయణ సేవా సమితి ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. సూర్యనారాయణ ఆలయ ఆలన పాలన గత కొన్నేళ్ల కాలంగా సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్నట్లు చెప్పారు. నిత్య పూజలు, ఉత్సవాలు, సేవా సమితి ఆధ్వర్యంలో దాతల నుంచి తమ సొంత ఖర్చులు సైతం హెచ్చించి ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసినట్లు తెలిపారు. అయితే కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం ఆలయంలో తమ పెత్తనం చలాయించేందుకు ప్రయత్నాలు చేయడం విచారకరమన్నారు. వారి పాచిక ఫలించకపోవడంతో దేవదాయ శాఖ పరిధిలోకి తెచ్చేందుకు



రాజకీయంగా తెర వెనుక ప్రయత్నాలు కొనసాగించినట్లు గుర్తు చేశారు.అయితే గ్రామస్తులు వారి ప్రయత్నాన్ని తిరస్కరిస్తూ హైకోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. అయితే ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం ప్రజల పక్షాన నిలచి దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవాలన్న దేవదాయ శాఖ ఉత్తర్వులను నిలుపుదల చేస్తూ 2023 మార్చి 10న స్టే ఆర్డర్ ఇచ్చినట్లు వెల్లడించారు. వివాదం కోర్టులో ఉండగా దేవదాయ శాఖ అధికారులు గ్రామానికి వచ్చి ఆలయాన్ని 2023 డిసెంబర్ 17న తమ శాఖలో విలీనం చేసుకున్నట్లు చెబుతున్నారని, సమస్య హైకోర్టులో ఉండగా విలీనం ఉత్తర్వులు జారీ చేయడం కోర్టుదికారం అవుతుందని సూర్యనారాయణ సేవా సమితి ప్రతినిధులు వాపోయారు. ఇలాంటి వాటిపై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాల్సిందిగా, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని సేవాసమితి ప్రతినిధులు తెలిపారు.



## ఫర్టిలైజర్లపై కొనసాగుతున్న తనిఖీలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం ఉరవకొండ పట్టణంలో ఎరువుల దుకాణాలపై రెండోరోజు తనిఖీలు కొనసాగాయి. బుధవారం మండల వ్యవసాయ అధికారి శుభకర్ స్థానిక విశ్వాస ఆగ్రో, త్రివేణి ఎరువుల దుకాణాల్లో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఎరువుల అమ్మకాలు, పురుగుమందుల విక్రయాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అమ్మకాలు జరపరాలని దుకాణ యజమానులను హెచ్చరించారు. అదేవిధంగా రెండు దుకాణాల నుంచి ప్రయోగ పరీక్షల నిమిత్తం వివిధ రకాల పురుగు మందులను సేకరించి, అనంతపురం అగ్రి ల్యాబ్ కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలలో విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### కళ్యాణదుర్గం నార్త్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయిలోనే విద్యాభ్యాసంతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తూ క్రీడలలో రాణించే విధంగా ప్రతి విద్యార్థి విద్యార్థులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి బై పేర్కొన్నారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంలో



భాగంగా బుధవారం కళ్యాణ దుర్గం పట్టణంలోని నార్త్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందిస్తూ వ్యాసరచన పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థి వైష్ణవి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం అభినందనీయమని అదేవిధంగా క్విజ్ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణ పురం విద్యార్థిని పల్లవి ప్రథమ స్థానం ఇప్పుడు అభినందనీయమని పాఠశాల వకృత్వపు పోటీలు ప్రభుత్వ పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థి దివ్యశ్రీ ప్రథమ స్థానాన్ని సంపాదించుకోవడం సంతోషమని అదే విధంగా ఈ విద్యార్థులు జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని దివ్యశ్రీ పాల్గొంటారని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు గాయత్రిబాయి, నార్త్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, ఉపాధ్యాయులు ప్రసాద్, సౌభాగ్య, హనుమంతప్ప, మల్లారెడ్డి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఇలాగే సాగాలంటే మళ్ళీ పద్మమ్మే రావాలి..

## గడపగడపకు కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ముందంజ







మొదటి పేజీ తరువాయి

శింగనమల నియోజకవర్గంలో బుక్కరాయసముద్రం, నార్పల, శింగనమల, గార్లదిన్నె, పుట్లూరు యల్లనూరు ఆరు మండలాలు ఉన్నాయి. ఈ నియెజకవర్గం ఎస్సీ రిజర్వ్ కావటంతో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి(మాల). 2014 లో మొదటి సారిగా వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. 2019 46వేల పైచిలుకు ఓట్లతో వైసీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది.

**తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకురాలు.**

ఆమె నడత, రాజకీయ జీవితం భావితరాలకు ఆదర్శనీయం. ప్రత్యర్థులు సైతం సలాం కొట్టే వ్యక్తిత్వం ఆమెది. తను నమ్మిన సిద్ధాంతానికి, ఇచ్చిన మాటకు కట్టుబడి వుండే నిఖార్సయిన నాయకురాలు. నమ్ముకున్న ప్రజలను అమ్మగా అక్కున చేర్చుకొని ఆదరించిన ఆదర్శ మూర్తి. అణగారిన వర్గాల బాగోగుల కోసం అహర్నిశలు పాటుపడిన దయామయి. తనను నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు తగిన ప్రోత్సాహం, న్యాయం చేసేందుకు - శాయశక్తులా కృషి చేసిన లీడర్. వైసీపీ శ్రేణుల నమ్మకానికి ఆమె నిలువెత్తు నిదర్శనం.

**నియోజకవర్గ ప్రగతే పద్మావతి లక్ష్యం:**

రాజకీయాలలో అడుగుపెట్టగానే తన యువ నాయకత్వంతో నియోజకవర్గ ప్రగతికి పాటుతున్న ఎమ్మెల్యేలు ఎందరో. అయితే ఎమ్మెల్యేగా, నేతగా కాకుండా నాయకురాలిగా తన వారి కోసం.. తన ప్రాంత ప్రగతి కోసం.. తాను ఎన్నికైన పార్టీ కోసం.. అన్ని విధాలుగా శ్రమిస్తున్న నిజమైన లీడర్ జొన్నలగడ్డ పద్మావతి. సింగనమల ప్రజల శాసన సభ్యురాలు గా ఎన్నికై.. అటు ప్రజల సమస్యలను తీరుస్తూ.. ఇటు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ.. నిత్యం జనంలో వుంటూ.. అక్కడి యువతకు రాజక్కగా, పెద్దలకు రాజమ్మగా నిజానికి నాయకురాలిగా సేవలందిస్తున్నారు . సింగనమల నియోజకవ ర్గం లో అక్కడి ప్రజల పిలవకుండానే కనిపించి.. ఆప్యాయంగా పలకరించి.. సమస్యలను అడిగి తెలు సుకుంటూ.. వాటికి పరిష్కారం చూపుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్నా అక్కడికి సమీపంలోని ప్రజలతో మమ్మేకమై సమస్యలను తెలుసు కుంటూ.. ఎవరుసమస్యను ఎదుర్కోంటున్నా.. వారి చేరువకు చేరి మరీ పరిష్కారం చూపుతున్న నాయకురాలు జొన్నలగడ్డ పద్మావతి.??నెరవేరిన చిరకాల స్వప్నం... జిల్లాలోనే అతిపెద్దైన సింగనమల చెరువు లోకలైజేషన్ ఐదు దశాబ్దల నుంచి తీరని కలగా మారింది. సమస్యను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికీ పలుమార్లు తీసుకని లోకలైజేషన్ చేయించారు. ఈప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చారు.

**శింగనమల నియోజకవర్గంకు 520కోట్లు సీఎం వరాల జల్లు..**

**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శింగనమల నియేజకవర్గంను ప్రత్యేకించి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ శింగణమల చెరువు లోకలైజేషన్ చేయటం, 252 కోట్ల రూపాయల ఖర్చుతో గండికోట నుంచి పుట్లూరు మండలానికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు చేయడం, నియోజకవర్గంకు 520 కోట్లు నిధులు మంజూరుకు హామీ ఇవ్వటం, అదే విదంగా నేడు నియేజకవర్గంలోని 45 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీటిని కేటాయించారు. నియోజకవర్గంలోని యల్లనూరు నుంచి గార్లదిన్నె వరకు చేపట్టిన పాదయాత్రలో రైతులు,ప్రజలు నీటి కోసం పడుతున్న కష్టాన్ని కళ్లారా చూసి,నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని ఇచ్చిన మాటను నిలుపుకున్నారు శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.

శింగనమల నియోజకవర్గంలో సాగు, తాగు నీటి కోసం ప్రజలుపడుతున్న బాధలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి, పట్టుబట్టి శింగనమల నియోజకవర్గానికీ నీటి కేటాయింపు తీసుకొచ్చారు. నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని దాదాపు 50 మైనర్ ఇరిగేషన్ చెరువులు, కుంటలకు హెచ్ఎన్ఎస్ఎస్,హెచ్ఎల్సీ ద్వారా నీటిని కేటాయించాలని 2021 వ సంవత్సరం జూన్24 వతేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి ఎమ్మెల్యే జొన్నలగడ్డపద్మావతి, సాంబశివారెడ్డి విన్నవించుకున్నాము. దశాబ్దాలుగా నీటి సమస్యతో అల్లాడుతున్న సింగనమల నియోజకవర్గం కరువు తీరే విధంగా నీటి కేటాయింపులు జరిగాయి.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 1.35 టీఎంసీలు నీటిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రాజపత్రాన్ని జారీ చేసింది. ఈ కేటాయింపుతో నియోజకవర్గంలో ఎక్కడా కూడా సాగు త్రాగు నీటి సమస్య లేకుండా వుంటుందని, నియోజకవర్గానికి వరాల జల్లులు కురిపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రైతులు, ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**రజకులకు ఉచిత బోరు...**

గార్లదిన్నె మండలం కమలాపురం గ్రామ రజకులు ధోబి ఘాట్ కు బోరు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ని కోరడం జరిగింది. ఇందుకు ఆమె తక్షణమే స్పందించి బోరు వేయించారు.

**సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా.. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అడుగులు**

సీఎం జగన్ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడమే లక్ష్యంగా జొన్నలగడ్డ పద్మావతి ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగానే గడ పగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఓ సవాలుగా తీసుకుని ప్రతీ గడపకు వెళ్తున్నారు.

**నేడు ఎస్ఆర్ఐటి కళాశాలలో జగనన్న జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం**

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న విషయం మీకు తెలిసిందే. అదే విధంగా నేడు ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కాలేజీ నందు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.







# రాజకీయ నాయకుల దౌర్జన్యం

మొదటి పేజీ తరువాయి

గాయాలు అవ్వడంతో స్థానిక ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

**రాజకీయ పార్టీ అండదండలతో దౌర్జన్యం**

రాజకీయ పార్టీ నాయకులు వారి అండదండల తో ఓ ప్రజా ప్రతినిధి ఈ తతంగాన్ని మొత్తం వెనక నుండి నడిపిస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులను అడ్డుపెట్టుకొని తమపై దాడులకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ ప్రజా ప్రతినిధి అండతోనే తమపై దాడికి పాల్పడినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సూర్యలో కథనం ప్రచురించడంతో సంబంధిత అధికారులు కూడా దీనిపై చర్యలు తీసుకున్నారు. దీంతో ఒక్కసారిగా కోపానికి గురైన వారు యదేచ్చగా రాళ్లు కట్టలతో దాడికి పాల్పడ్డారు.

**దాడి చేసి వారిపై ఫిర్యాదు**

నామాల గ్రామానికి చెందిన కురువ పెద్దక్క భర్త కురువ కిష్టయ్య పై దాడికి పాల్పడిన రాజకీయ పార్టీకి చెందిన నాయకులు దాడిలో గాయపడిన వారిపైనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఏమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దాడులు చేసి దాడిలో గాయపడిన వారిని దాడి చేశారని కేసులో ఇరికించి ఇందులో తమ పప్పం గడుపుకోవాలనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యవహారానికి వారు తెర లేపారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి.



రాజకీయ పార్టీకి చెందిన నేతలు కావడంతో పోలీసులు కూడా ఈ వ్యవహారంలో వారి వర్గానికే అండగా నిలుస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. తమకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. భూమికి సంబంధించి కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ, పోలీసుల ప్రొటెక్షన్ ఉన్నప్పటికీ, రాజకీయ పార్టీ నాయకుల అండదండలతో వారు ఈ దురాగతానికి పాల్పడి దాడికి పాల్పడినట్లు బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో తీవ్ర ఆవేదన చెందిన కురుబ సంఘం నాయకులు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాడి ఘటనను నిరసిస్తూ ఆందోళన మీడియా సమావేశాలకు కార్యరూపం దాల్చినట్లు బాధితులు వెల్లడించారు.

# ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మరికొందరిపై కేసు నమోదు

## గుంతకల్లు డిఎస్పి నరసింగప్ప



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : ఉరవకొండ శివారులో, చిన్న ముష్టూరు సమీపాన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా 42వ నెంబర్ అనంతపురం... బళ్ళారి జాతీయ రహదారిని దిగ్బందించి, వాహన రాకపోకలను స్తంభింపచేసి ప్రయాణికులకు ఇబ్బందులు కలగజేసినందుకు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మరి కొంతమంది పై కేసు నమోదు చేసినట్లు గుంతకల్లు డిఎస్పి నరసింగప్ప తెలిపారు. బుధవారం ఉరవకొండ లోని గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో గుంతకల్ డిఎస్పి నరసింగప్ప, అర్బన్ సీఐ తిమ్మయ్య, ఉరవకొండ గ్రామీణ సీఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొన్ని టీవీ ఛానళ్లు, కొంతమంది వ్యక్తులు రైతులపై కేసులు నమోదు చేసినట్లు అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజల మధ్య వైశమ్యాలు సృష్టించడం సరి కాదన్నారు. రైతుల పట్ల పోలీసులకు ఎలాంటి దురుద్దేశాలు లేవని, వారంటే గౌరవమని తెలిపారు. మీడియా ఏదైనా కథనం ప్రచురణ, ప్రసారం చేసే ముందు పోలీసులను సంప్రదిస్తే వాస్తవాలు తెలుపుతామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ రహదారిని దిగ్బందించి, వాహన రాకపోకలను స్తంభింపజేసి, ప్రయాణికులను ఇబ్బందులు కలుగజేసినందుకు కొందరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ నరసింగప్ప విలేకరులకు వెల్లడించారు. అదేవిధంగా కర్ణాటక రాష్ట్రం నుంచి అక్రమ మద్యం రవాణా చేసినా, అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల కేంద్రమైన జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో ఎంఈఓ మరియు హెచ్ఎం ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు జరిగాయి. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యార్థులు బుధవారం హాజరై ఈ పోటీలలో పాల్గొనడం జరిగింది. అందులో 9వ తరగతి విద్యార్థి ఈశ్వరి, మధు శ్రీ వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచారు. అలాగే రంజిత్ కుమార్, తేజ క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. వక్తృత్వ పోటీలలో నరసాపురం విద్యార్థి వరుణ్ ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలను ఎంఈఓ 1 మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ, విజేతలను అభినందించి జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు సోషల్ ఉపాధ్యాయులు ఇమామ్ సాబ్, కొండారెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.

## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ :ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శోభా సువర్ణమ్మ పేర్కొన్నారు. బుధ వారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యా ర్థులతో ఓటు హక్కు వినియోగంపై ప్లే కార్డులను ప్రదర్శి స్తూ అవగాహన




కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లాడుతూ యువ బావి భారత పౌరులు ఓటు హక్కు ద్వారా దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే వారిని ఎన్నుకునే అవకాశం ఉంటుం దన్నారు. 2024 జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నూతన ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు మహేష్, నజీర్ , నరసింహులు, కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో మండల పదవ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పి శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో అన్ని శాఖల అభివృద్ధి సమస్యలపై చర్చించి సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయా



శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసే ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించారు . మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంపై సిబ్బంది సమావేశం నిర్వహించి లేబర్ పెంచాలని నిర్ణయిం చారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారినిగా నియమితులైన కౌసల్య ని సన్మానించడం జరిగింది తదుపరి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజులు పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి ఎంపీడీవో జి శ్రీనివాసులు డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ మండల అగ్రి చైర్మన్ కె వెంకట చౌదరి వైస్ ఎంపీపీ ఆదినారాయణ ఎంపీటీసీలు నీలూరి ఈశ్వర్ రత్నాకరం పతంజలి వైయస్సార్ యువ నాయకు చిత్రా నారాయణస్వామి సర్పంచులు డీలర్ పసల నాగభూషణం మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పేద కుటుంబాన్ని ఆదుకున్న తరిమెల రామాంజనేయులు

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో ఆకలితో అలమటిస్తున్న వృద్ధుల కుటుంబానికి 50 కేజీల బియ్యం ప్యాకెట్ నిత్యవసర సరుకులను సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు బుధవారం వృద్ధుల కుటుంబానికి అందించారు. జిల్లాలో అత్యంతకరువుతో వర్షాలు లేక



వెనుకబడిన మండలాలలో వర్షాలుసింగనమల మండలం ముందు వరుసలో ఉంది, కరువుతో వ్యవసాయ కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు మండలంలోని సనక%శీ%చెరువు గ్రామంలో లక్ష్మి దేవి భర్త రామదాసు వృద్ధులకు పిల్లలు లేరు. కనీసం రేషన్ కార్డు కూడా సంబంధిత అధికారులు ఇవ్వకపోవడంతో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్న సందర్భంలో వారు పడే అవస్థలనుగుర్తించి సొంత నిధులతో 50 కేజీలు బియ్యము నిత్యవసర సరుకులు తీసుకెళ్లి ఆ వృద్ధులకు ఇచ్చి సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు మానవత్వం చాటుకున్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, ఇరు వెందుల శ్రీరాములు, రాజారాం, ఆదినారాయణ, శివప్రసాద్, నాగేంద్ర, పాల్గొన్నారు.

## సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పోస్టర్లు ఆవిష్కరణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పోస్టర్లను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో చైర్పర్సన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. గత నాలుగున్నర ఏళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం. మోహన్ రెడ్డి , జిల్లా వై.సి.పి నాయకులు ఎల్ఎం విష్ణువర్ధన్ రెడ్డి, వై.సి.పి జిల్లా అధికార ప్రతినిధి ఎన్ బాలనరసింహారెడ్డి, సతీష్ నారాయణ ఇతర కార్యకర్తలు గ్రంధాలయ సిబ్బంది వి. సుబ్బరత్నమ్మ, ఇంతియాజ్ అహమ్మద్, రామాంజనమ్మ, కావేరి,గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ. 25 లక్షల వరకు వర్తింపజేస్తూ ప్రకటించిన ఆరోగ్యశ్రీ కార్డులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి నాయకత్వంలో వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యతను కల్పిస్తూ గతంలో దివం గత మహానేత శ్రీ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబా టులోకి తీసుకొచ్చా రని, వారి తనయు డిగా మరో రెండు అడుగులు ముందుకేసి రూ.1000 రూపాయల దాటిన ప్రతి జబ్బును కూడా ఆరోగ్యశ్రీలో చేర్చి మరింత పేదలకు మెరుగైన వైద్యాన్ని అందుబా టులోకి తీసుకొచ్చారన్నారు. అడిగినాడు మరో విప్లవాత్మక మైన నిర్ణయంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఏడాదికి రూ. 25 లక్షల వరకు ఉచితంగా వైద్యాన్ని అందజేస్తూన్నారన్నారు. ఎంతోమంది పేదవారు మంచి ఆరోగ్యాన్ని



పొంది, తమన్న జీవన ప్రమాణాలను మెరుగుప రుచుకున్నారన్నారు. దీని విధమై నటువంటి సౌలభ్యాన్ని కల్పించిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరికి సాదిక్, ఇతర నాయకులు, కార్య కర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా 'పది' విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**– సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్‌రావు**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ వహించామని ఆ శాఖ జెడి మధుసూదన్‌రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వచ్చే ఏడాది మార్చిలో పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయని, ప్రభుత్వం ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ కూడా విడుదల చేసిందన్నారు. ఈ ఏడాది జిల్లా సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 484 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. నవంబర్ నుంచి వసతి గృహాల్లో విద్యార్థులకు వారానికి ఒకసారి ఆయా సబ్జెక్టుల్లో ముఖ్యమైన ప్రశ్నలకు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని వల్ల పరీక్షల సమయానికి విద్యార్థులు సన్నద్ధమై మంచి ఉత్తీర్ణత సాధించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ట్యూటర్లు కచ్చితంగా పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం అందుబాటులో ఉంటూ ఏ సబ్జెక్టుల్లో అర్థంకాని పాఠాలు, ప్రశ్నలు ఉంటే నివృత్తి చేయాలని సూచించామన్నారు. వార్డెన్లను వచ్చే మూడు నెలలు పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించామని, తాను కూడా వసతి గృహాల్లో పర్యటనల్లో విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఎవరు వీక్‌గా ఉన్నారని అంశాలపై ఆరా తీస్తున్నామన్నారు. దీంతో పాటు పద తరగతి విద్యార్థులకు స్టడీ మెటిరియల్స్ పంపిణి చేయడానికి ప్రయత్నిస్తున్నా మని జెడి



తెలిపారు. గత ఏడాది అనంతపురము జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో 348 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 197 మంది ఉత్తీర్ణులయ్యారని, 151 మంది ఫెయిలయ్యారన్నారు. 56.61 శాతం ఉత్తీర్ణత నమోదైందని జెడి తెలిపారు. ఈ ఏడాది జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు, ట్యూటర్లు అంతా సమిష్టిగా పనిచేసి రాష్ట్రంలోనే పది ఫలితాల్లో మెరుగైన స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు జెడి తెలిపారు.

## ముఖ్యమంత్రి జగనన్న పుట్టినరోజు వేడుకలకు తరలిరండి

**– మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి**

అమడగూరు, మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, జననేత జగనన్న పుట్టినరోజు వేడుక లకు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతిని ధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సూర్య నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జననేత, సంక్షేమ పథ కాల ప్రదాత, నవరత్నాల రూపకర్త జగన న్న పుట్టినరోజు వేడు కలు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం లో ఉన్న వైయస్సార్ విగ్రహం ఎదుట గురువారం 9 గంటలకు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వేడుకలకు వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసన్న ముఖ్య అతిథిగా హాజరవు తారని మండలంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు, తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## గ్రామాన్ని సందర్శించిన స్పెయిన్ దేశపు మహిళలు

రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల, అగళి మండలంలోని బీజీ హళ్లి గ్రామాన్ని బుధవారం స్పెయిన్ దేశపు మహిళలు సందర్శించారు. చిన్న వయస్సులో భర్తలను కోల్పోయి చిన్న పిల్లలు ఉన్న వితంతు మహిళలకు కుటుంబ పోషణ జీవనోపాధి చేసుకోవడానికి ఆర్డీటి తరుపున స్పెయిన్ దేశస్తులు అందించిన ఆర్థిక సాయం తో అభివృద్ధి చెందిన కుటుంబాలను సందర్శించి అభివృద్ధి తో పాటు ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుకున్నారు.ఈ సందర్శనలో స్పెయిన్ దేశస్తులు అనా, ఇరటి, అరంచ,ఆర్డీ మల్లికార్జున, ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఏడీ ప్రకాష్ రెడ్డి, ఏటీఎల్ ఓబులేష్, ఎస్టీఎల్ బాలయ్య, సిబ్బంది ఉన్నారు.



## ఎన్ఆర్ఐ విద్యాసంస్థలకు విచ్చేసిన శబరిమల మాజీ ప్రధాన పూజారి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలోని ఆదిమూర్తినగర్ నగర్ లో ఉన్న ఎన్నారై విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి , ఎం.డి చంటి రెడ్డి పిలుపు మేరకు శబరిమల మాజీ ప్రధాన పూజారి (మాజీ మేల్ శాంతి ) బ్రహ్మ శ్రీశ్రీ ఎన్. దామోదరన్ పొట్టి స్వామి బుధవారం విచ్చేసారు. ఈ సందర్భంగా కళాశాలలో పూజ నిర్వహించి



విద్యార్థులందరూ తమ యొక్క చదువులో ఉన్నతంగా రాణించాలని దీవెనలు అందిం చారు. అంతే కాకుండా యాజమాన్యం స్కూల్ విద్యార్థులకు కేవలం హాస్టల్ ఫీజు మాత్రమే చెల్లించి చదువు ఉచితంగా ఇస్తున్నారని,అనేక సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎపిఎస్సెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర స్వామీజీకి తెలిపారు,ఈ సందర్భంగా స్వామి వారు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించే శక్తి అయ్యప్ప స్వామి అందజేస్తాడని దీవెనలు అందజేశారు. విద్యార్థులకు , సిబ్బందికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్సెఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల రాఘవేంద్ర, గురుస్వామి రంగాచారి,అమర్ రెడ్డి, అయ్యప్పస్వాములు,సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్లకు దుస్తులు, ఆర్థిక సాయం అందజేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్నఎబినేజర్ పెంతుకొస్తు చర్చి లి ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ దంపెట్ల శివ, ట్రస్టీ లావణ్య మాధురి ఆధ్వర్యంలో హ్యాపీ క్రిసమస్ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ దంపెట్ల శివ కేక్ కట్ చేసి 22 మంది పాస్టర్లకు దుస్తులు, ఆర్థిక సాయం పంపిణీ చేశారు. క్రైస్తవులు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ లావణ్య మాధురి ,ట్రస్ట్ కో-ఆర్డినేటర్ రామంజి , ఫాస్టర్ జేమ్స్ పాల్ నాయక్, ఫాస్టర్ జాస్వా, పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనే మా లక్ష్యం: ఎమ్మెల్యే



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సంక్షేమ పాలనే మా లక్ష్యము అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మండల పరిధిలోని నేలకోట తండా, బుడ్డారెడ్డిపల్లి, ఏలుకుంట్ల, తనకంట వారి పల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. అనంతరం గ్రామాలలో ఇంటింటికి వెళుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు విని అప్పటికప్పుడే అధికారులను వారు ఆదేశించారు. జనవరి నెల నుంచి పింఛన్ సొమ్ము 3000 రూపాయలకు పెంచుతున్నట్టు వారు తెలిపారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి వైస్ ఎంపీపీలు ప్రతాపరెడ్డి చెన్న కృష్ణారెడ్డి తో కలిసి గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధి గూర్చి వారు ఆరాధిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసి చూపించాడని, మరోసారి ముఖ్యమంత్రిని ప్రజలందరూ గెలిపించాలని వారు కోరారు. అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి ఎంతో ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాలను సమన్యాయంతో న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కిందని తెలిపారు. వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించే దిశలో ముఖ్యమంత్రి కృషికి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్ రెడ్డి, రామయ్య, ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు గంగమ్మ, ఓపిరెడ్డి, రేగాటిపల్లి సురేష్ రెడ్డి, నాగానంద రెడ్డి, నాయకులు సంఘాలప్ప, రమేష్, మాజీ కన్వీనర్, లక్ష్మీనారాయణ, బిల్వంపల్లి, కేశవ, హరి గోపాల్, పోతుకుంట రాజు, వెంకటేష్, జయరాం, నారాయణరెడ్డి, ఓబిరెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేష్ నాయక్, ఆదినారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు

# ప్రగతికి మలుపు : విద్యుత్ ఏఈలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ పొదుపు ప్రగతికి మలుపు అని విద్యుత్ ఉద్యోగులు తోపాటు విద్యుత్ ఏఈలు– నాగభూషణం, కొండారెడ్డి, ఏ ఏ ఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పలు కూడలిలో ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి విద్యుత్ పొదుపు భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంధనాన్ని పొదుపుగా వాడుకున్నప్పుడే దానివల్ల ప్రజలందరూ ప్రయోజనాలను పొందే అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును పాటించడం వలన గృహము, వ్యవసాయం, పరిశ్రమ రంగాలలో విద్యుత్ వృధాను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాథలకు అన్నదానం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ లలితా నాట్య కళానికేతన్ నాట్య గురువు బాబు బాలాజీ పెద్ద కుమార్తె హర్షశ్రీ పుట్టినరోజు సందర్భంగా తారక్ చేయుట ట్రస్ట్ ద్వారా దాదాపు 200 మంది అనాధలకు బిక్షగాళ్లకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డాన్స్ మాస్టర్ బాబు బాలాజీ పేర్కొన్నారు. అదేవిధంగా అనాధాశ్రమంలోని వృద్ధులకు కూడా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. తదుపరి తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు బాబు బాలాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన

# రాప్తాడు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు







**రాప్తాడు, మేజర్ న్యూస్ :** జూనియర్ త్రోబాల్ పోటీల్లో జాతీయ స్థాయికి రాప్తాడు జిల్లా పరిషత్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు అంజలి, ఇందు, నరసింహలు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 27 నుండి 29 వరకు కోయంబత్తూర్‌లో జరిగే టోర్నమెంట్ లో పాల్గొంటారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు,

# వ్యాపారస్తులకు అవగాహన సదస్సు ఎంతో ఉపయోగం

**- జిల్లా ప్రజా రవాణా అధికారి టి.మధుసూదన్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ కి సంబంధించిన స్థలాలలో వ్యాపారాలు చేసుకోవడానికి అవగాహన సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా ప్రజా రవాణా అధికారి టి. మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయంలో వ్యాపారస్తులకు అవగాహన సదస్సును వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం డిపోకు సంబంధించిన బత్తలపల్లి బస్ స్టేషన్ ఖాళీ స్థలం ఓఎస్–15 కింద డిపో ఆఫీస్ నందు వ్యాపారస్తులకు అవగాహన సదస్సును నిర్వహించామని తెలిపారు. బస్టాండు టెండర్ లో పాల్గొనుటకు చేయాల్సిన విధి విధానాలను క్లుప్తంగా తాము వ్యాపారస్తులకు వివరించడం జరిగిందన్నారు. టెండర్ దరఖాస్తులను డౌన్లోడ్ చేసుకొని కడప ఈ డి ఆఫీసు నందు ఈనెల 26వ తేదీ లోపల పంపించాల్సిందిగా తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ సివిల్స్ సురేంద్రబాబు, ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ తోపాటు 30 మంది వ్యాపారస్తులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు, ఆఫీస్ సూపర్డెంట్ ప్రేమ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వజ్రకరూరులో జాతీయ వినియోగదారుల వారోత్సవాలు



**ఉరవకొండ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ వజ్రకరూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు మండల స్థాయి పోటీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప తెలిపారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల వివరాలను వెల్లడించారు.వక్తృత్వపు జిల్లా స్థాయి పోటీలకు మండలంలోని కమలపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఎనిమిదవ తరగతి విద్యార్థి ఎం. అజయ్ కుమార్ ఎంపికైనట్లు తెలిపారు. అదే పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని మన్యశ్రీ జిల్లాస్థాయి పోటీలకు , 8వ తరగతి విద్యార్థులు ఎన్. రజిని వ్యాసరచన జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నేడు అనంతపురం జిల్లా విజ్ఞాన కేంద్రంలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో పాల్గొంటున్నట్లు మండల విద్యాశాఖ అధికారి 2 తిమ్మప్ప వెల్లడించారు.

## హజ్ దరఖాస్తు గడువు పెంపు

**-జనవరి 15 వరకు అవకాశం**

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** హజ్ దరఖాస్తు గడువును 2024 జనవరి 15వ తేదీ వరకు పొడిగించినట్లు హజ్ కమిటీ సీఈవో లియాఖత్ అలీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న హజ్ దరఖాస్తు గడువు 20న ముగిసిన నేపథ్యంలో దరఖాస్తు గడువులు పొడిగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హజ్ కు వెళ్లేవారు హజ్ కమిటీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## యువగళం ముగింపు సభలో మాజీ ఎమ్మెల్యే



**మడకశిర మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ చేపట్టిన యువగళం ముగింపు సభ విశాఖపట్నం జిల్లాలోని పోలిపల్లిలో జరిగిన యువగళం నవశకం భారీ బహిరంగ సభకు మాజీ శాసనసభ్యులు మద్దనకుంట కె.ఈ రన్న బుధవారం హజరైయ్యారు. ఈయన వెంట రాష్ట్ర టిడిపి కుంచిటి గ వక్కలిగ కన్వీనర్ పాండు రంగప్పు, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్ర నరసింహ , నగేష్, లింగరాజు , బాలు , శంకర్ తదితరులు హాజరైయ్యారు.

# ఎమ్మెల్యే కాపును బ్రహ్మరథం పట్టిన ప్రజలు

**-పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు**
**-హీరేహాళ్ మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే**
**-ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జగన్ ప్రభుత్వం - ప్రభుత్వ విప్**



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. రెండు కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విస్తృతంగా బుధవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి రావడంతో ప్రజలు పేద్దసంకలు పాల్గొని ఎమ్మెల్యే రాకకు బ్రహ్మరథం పట్టారు. మురడి గ్రామాలలో నూతన భవనాలు, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం కాపు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం వారిదిగా పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు మేనిఫెస్టో విడుదల చేసిన ప్రతి ఒక్క పథకం అమలుపరచి, నేరుగా ప్రజలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. గ్రామాలలో సచివాలయాల నుండి ప్రజలకు సేవలు అందిస్తూ, రైతు భరోసా కేంద్రాలు, విద్య జీవన అమ్మఒడి ఎన్నో తదితర సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు పత్రికల ప్రకటనలు తప్ప ప్రజలకు ఏమి చేయలేదన్నారు. అభివృద్ధిని ఓర్వలేక, ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందిస్తున్నామన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఒక పవిత్రమైన బైబిల్, ఖురాన్, భగవద్గీతల భావించిందన్నారు. నాలుగున్నర సంవత్సరంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉందన్నారు. రాబోయే రోజుల్లో రైతులకు గిట్టుబాటు ధర, వేరుశనగ విత్తన పంపిణీ, తదితర చేపడుతామన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను ప్రతి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ భాస్కర్ బాబు, డిప్యూటి తహశీల్దార్ బసవకుమార్, ఇంజినీర్ రామ్మోహన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్, మండల సబ్ ఇన్స్పెక్టర్ రంగుడు యాదవ్. మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నురస్వామి, అనంతపురం జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, మురడి ఆలయ దేవస్థానం ధర్మకర్త శ్రీ పద్మనాభ రెడ్డి, మండల సర్పంచ్లు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, హనుమాపురం శివరామ రెడ్డి, పరమేశ్వర, కల్యం నాగరాజు, కాదలురు హను మంతరెడ్డి, నాగలాపురం హను మంతరెడ్డి, రుద్రేష్, గంగన్న, పెద్ద అంజినేయ, ఎంపీటీసీ సభ్యులు కల్యం సురేష్, శివలింగ, గోవింద, ఏర్రిస్వామి, పార్టీ నాయకులు గొల్ల సురేష్, పాటిల్ సందీప్ గౌడ, కున్నూరు మహేశ్, బెలుగుప్ప ఈశ్వర రెడ్డి, నల్ల బండ్ల వంద్రప్ప, ఖాసింపీరా, మండి జయరామ్ రెడ్డి, రవి, శ్రీరాములు, లక్ష్మీకాంత రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుడ్డం రవి, తిమ్మన్న గౌడ, చిత్రయ్య, రామకృష్ణ రెడ్డి, పరమేష్, కుమారి, గంగన్న, నాగయ్య, కృష్ణరెడ్డి, వన్నురస్వామి, మురిడి రవీంద్ర రెడ్డి, లోకేష్, ఈశ్వర, ప్రకాశ్, వెంకటేశ్ రెడ్డి, గ్రామ ప్రజలు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాను పారదర్శకంగా చేపట్టండి

అగళి మేజర్ న్యూస్:ఓటర్ జాబితాలో ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా పారదర్శకంగా చేపట్టాలని డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు సిబ్బంది కి సూచించారు.స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో బుధవారం బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. త్వరలో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను పారదర్శకంగా చేపట్టాలని డిప్యూటీ తాసిల్దార్ సుబ్బారావు,ఆర్ఐ గుర్రన్న,పేర్కొన్నారు.గ్రామాలలో ప్రతి ఒక్కరిని విచారించి ఓటరు జాబితాను పక్క పారదర్శకంగా చేపట్టాలన్నారు.అదేవిధంగా ఫారం 6 .ఫారం 7. ఫారం 8. ఓటర్ నమోదు చేర్పులు మార్పులు కచ్చితంగా పొందుపరచాలన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా డబల్ ఎంట్రీ లేకుండా గ్రామాలలో ఉన్న వారిని మాత్రమే 18 నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చుకోవాలన్నారు.ఈ సమావేశంలో బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తల భిక్షాటన..

తాడిమర్రి మేజర్ న్యూస్ : తాడిమర్రి మండల కేంద్రంలో బుధవారం అంగన్వాడి వర్కర్స్ హెల్పర్ యూనియన్ సమ్మె తొమ్మిదో రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా సిఐటియు నాయకులు బిక్షాటన చేయడం జరిగింది. భాగంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ కు తెలంగాణ రాష్ట్రం కంటే అదనంగా పెంచుతాను అని వాగ్దానం చేయడం జరిగిందికనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడిట్యూటి అమలు చేయాలని గ్యాస్ అంగన్వాడి స్కూలుకు ఫ్రీగా ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు వరకు ఇవ్వాలని సగం వేతనంలో పింఛన్ ఇవ్వాలని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై మణికంతుడు



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మ శాస్త అయ్యప్పస్వామివారి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం 5వరోజు ప్రత్యేకంగా అలంక రించిన గరుడ వాహనంపై శ్రీమణి కంఠడు. ఓడిచె రువు,వడ్డివారిపల్లి, ఎం.కొత్తపల్లి తదితర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వహిం చినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు.డబురవారిపల్లి శ్రీరాములు వంద లాది మంది భక్తులకు తీర్థప్రసాదాలు అందిం చగా,అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు మారేవాండ్లపల్లికి చెందిన చంద్రశేఖర్ రాత్రి పూట అల్పా హారం బిక్ష ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

## పాఠశాలకు ట్యూబ్ లైట్స్ వితరణ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని ముత్యాల వారిపల్లి గ్రామ యందు ఆర్ డి టి స్కూల్ కి ఎలక్ట్రానిక్ ట్యూబ్ లైట్స్, మెటీరియ ల్స్‌ను బుధవారం మండలం ఎమ్మార్పీఎస్ టీం వితరణ చేయడం జరిగింది. అదేవిధంగా ము త్యాల వారి పల్లి గ్రామ ప్రజలు వీధిలైట్లు లేవని తెలియజేయగా ఎంపీడీవో, ఈ ఆర్ డి ఓ లకు అర్జీ ఇవ్వడం ద్వారా వీధిలైట్లు కూడా వేయడం జరి గింది. వారు స్పందించి సర్పంచ్ కి, తనకల్లు టీమ్ ముత్యాల వారి పల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పలక అంజి నేయులు నియోజవర్గ అధ్యక్షులు విశ్వనాథ్, అధ్యక్షులు తోపు పారేసు, తనకల్లు మండల అధ్యక్షులు గంగరాజు, ఉపాధ్య క్షులు మహేష్ బాబు, ప్రచార కార్యదర్శి ఆనంద్ బాబు, శ్రీనాథ్ , మండల సహాయ కార్యదర్శి గింజల శివన్న, బొంతలపల్లి ఉపాధ్య క్షులు వంశీ, గ్రామ అధ్యక్షులు శ్రీనివా సులు, సి బి టి రామ కృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కండక్టర్ల మర్యాద ప్రవర్తనతోనే సంస్థకు మనుగడ :డిఎం

కదిరి, మేజర్ న్యూస్ : సురక్షితమైన ప్రయా ణంనకు ఆర్టీసీ బస్సు లను ఎంచుకుంటు న్న ప్రయాణికులతో మర్యాదగా కండక్టర్లు ప్రవర్తించి కదిరి డిపో కు పేరు తేవాలని కదిరి డిపో మేనేజరు బి.మై నోద్దీన్ తెలిపారు. ఈ మేరకు తన ప్రతిభతో ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తి స్తూ, వారికి సహాయ సహకా రములు అందిస్తూ నవంబరు నెలలో ఆదాయం పెంచిన కదిరి డిపో కండక్టరు తోట శ్రీధర్ కు రూ.500నగదు బహుమతి చెక్కు రూపములో అసిస్టెంట్ మేనేజరు హరిమోహన్ అంద జేశారు. శ్రీధర్ కండక్టరు గా విశిష్టమైన సేవలందించుతూ..డ్యూటి లేని సమయం లో



తన స్వగ్రా మములో మొలక లచెరువు లో ఎన్నో సేవా కార్యక్రమ ములు నిర్వహిస్తున్నా డని హరిమోహన్ కొనియా డారు. ఈకార్యక్రములో సూపర్వైజర్లు ఉత్తన్న, ఎన్.వి.రమణలు పాల్గొన్నారు.

## లేఔట్ సిద్ధం చేయించిన ఎమ్మెల్యే

### - నేడు పట్టాలు పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నేడు పేద ప్రజల ఇంటి పట్టాలను పంపిణీ చేసేందుకు హుటా హుటిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దా రెడ్డి మున్సిపల్ పరిధిలో వేస్తున్న టువంటి లేఔట్ లలో జరుగుతున్న పనుల ను దగ్గరుండి పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ లబ్ధిదారుల జాబితా ప్రకారము వారి వారి ఇంటి పట్టా లను సిద్ధం చేయడమే కాకుండా ఇంటి స్థలా న్ని వారికి కేటాయించే విధంగా అధికారులకు నేటి సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదే శించారు. నేడు 2000 మందికి పైగా పేదల కు ఇంటి పట్టాలను పంపిణీ చేసెందుకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఇప్పటికే కదిరి మున్సిపాలిటీ నందు 4000 లకు పైగా ఇంటి పట్టాలను అందజేశామని, వారం దరికీ కూడా గృహ నిర్మాణానికి ప్రభుత్వ గృహాలను మంజూరు



చేశామని తెలియ జేశారు. ఇంటి స్థలాల కు కూడా గృహాలను మంజూరు చేసి ఇంటి నిర్మాణాన్ని చేపట్టే విధంగా ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుం టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రణీత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు రంగారెడ్డి, మహమ్మద్ ,ఆవుల స్వామి, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణపై విద్యార్థుల ర్యాలీ

**అగళి మేజర్ న్యూస్ :** వినియోగదారుల వారోత్సవాల్లో బాగంగా బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ఎస్ ఎ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ గా వెళ్లి వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. కన్జ్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ సుదానంద మాట్లాడుతూ వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా ఆస్తి ప్రాణ నష్టం కలిగించే విధంగా ఉన్న వస్తువు అమ్మిన వారిపై ఫిర్యాదు చేసి తమ హక్కులను కాపడుకోవడమే వినియోగదారుల హక్కుఅన్నారు. విని యోగ దారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్లో ప్రవేశపెట్టిగా అది 1987 డిసెంబర్ లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందన్నారు. కొనుగోలుదారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్న హక్కు. ఈ పోరాటంలో కొనుగోలదారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి పరిహారం పొందవచ్చాన్నారు. కొనే వస్తువుల్లో లేదా సేవలో నాణ్యత స్వచ్ఛత ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని ముందుగా తెలుసుకోవాలి. వస్తువు కొన్న చోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా కేసు వేసే అవకాశం



కల్పించడం జరిగిందన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసిన వెంటనే బిల్లులు తీసుకోవాలి. అలాకాకుండా వస్తువు కొంటే మోసపోయే అవకాశం ఉంటుంది. వినియోగదారులకు ఉండే హక్కులు వాటిని పరిష్కరించుకునే మార్గాలను అనేక అంశాలపై స్పష్టంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్, కన్స్యూమర్ క్లబ్ కోఆర్డినేటర్ సుధానంద , పి ఈ టి నారాయణస్వామి, ఉపాధ్యాయులు ధన్యశ్రీ, నాగరత్నమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తల భిక్షాటన



కదిరి, మేజర్ న్యూస్ : అంగనవాడి సమ స్యలు పరిష్కరిం చాల ని కోరుతూ బుధ వారం అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐ టియు ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి బంగ్లా నుండి వేమారెడ్డి సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ ఇందిరా గాంధీ సర్కిల్ మీదుగా మున్సిపల్ కార్యాల యం వరకు భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీల న్యా యమైన సమస్యలు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వా లని, ప్రభుత్వ ఉద్యోగు లుగా గుర్తించాలని, గ్రాటిటి అమలు చేయా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పి.మహా బున్నీసా,లక్ష్మీదేవి, సుజాత, రామలక్ష్మి, శారద, సరోజతో పాటు సిఐటియు నాయకులు జిఎల్ నరసింహులు, జగన్మోహన్, రామ్మో హన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలో భైరవకుంట డివి అండ్ ఆర్ కళాశాలలో విద్యార్థులకు ఏపీ అగ్రో చైర్మన్ నవీన్ నిచ్చల్ బ్యాగులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థుల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశామన్నారు. చిలమత్తూరు మండలంలోని వైయస్సార్సీపి నాయకులు సమావేశానికి



హాజరై పలు వురు మాట్లాడా రు. ఈ కార్యక్ర మంలో వైఎస్సా ర్ సీపీ నాయ కులు పాల్గొ న్నారు.

## జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాల్లో వ్యాసరచన పోటీలు



మడకశిర మేజర్ న్యూస్ : జాతీయ విద్యుత్ పొదుపు వారోత్సవాలు పురస్కరిం చుకొని బుధవారం మడకశిర జిల్లా పరిషత్ బాలికో న్నత పాఠశాల, బాలుర పాఠశాల లో,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ , ద్వితీయ , తృతీయ బహు మతులు బహుక రించారు. చదువుతో పాటు వ్యాసరచన పోటీల్లో కూడా ప్రతిభ కనబరిచిన విద్యార్థు లను ప్రోత్సహిస్తూ మడకశిర పట్టణానికి చెందిన ఏవన్ కాంట్రాక్టర్ లోకేశ్వర్ రెడ్డి విజేతలకు ప్రత్యేకంగా బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్య ప్రసాద్, ఉపాధ్యా యురాలు సుగుణ పాల్గొన్నారు .

## సమస్యలు పరిష్కరించాలని వినతి

కదిరి, మేజర్ న్యూస్ : ఎపి మున్సిపల్ వర్క ర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ మేనేజర్ కి మున్సిపల్ కార్మికులు, సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సి పల్ కార్మికులకు ఇచ్చి న హామీని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇంజనీర్ కార్మికులకు రిస్క్ అల వెన్స్ హెల్త్ అలవెన్స్ ఇవ్వాలని, కార్మికులకు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని, ముని సిపల్ కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని, లేనియెడల ఈనెల 26వ తేదీ నుండి సమ్మెకు వెళ్తామని తెలియ జేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ యూనియన్ నాయ కులు



జనార్ధన, తిరుపాలు, బాలకృష్ణ, రాజు, నరసింహ మూర్తి, చంద్రప్ప, సిఐటియు నాయకులు జగన్మోహన్ రామ్మో హన్ తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను ర్యాండమ్‌గా పరిశీలన చేశాం : జిల్లా కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, నియోజకవర్గ ఎన్నికల అధికారులు, మరియు సహా ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి నిబంధనల మేరకు క్లెయిమ్స్ పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 1561 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. 646 ప్రాంతాలలో ఒక పోలింగ్ కేంద్రం ఉన్నాయని,2 పోలింగ్ కేంద్రాలు ఉన్నవి 253, మూడు పోలింగ్ కేంద్రాలు ఉన్నవి 91, 4 పోలింగ్ కేంద్రాలు 25 ఉన్నవి , ఐదు పోలింగ్ కేంద్రాల్లో ఏడు ప్రాంతాల్లో సత్యసాయి జిల్లాలో 184 సెక్టర్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, ఇప్పటికే సెక్టర్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ కనీస సదుపాయాలతో పాటుగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేయడానికి కార్యచరణ ప్రణాళికలు చేపడుతున్నామని తెలిపారు, దివ్యాంగుల ఓటు వేసేందుకు అవసరమైన రవాణా, పోలింగ్ కేంద్రాలలో సులభంగా ప్రవేశించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సి విజిల్ యాప్ ద్వారా పౌరులు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల నియమావళి ఉల్లంఘనలో ఓటర్లను ప్రోలోభాలకు గురి చేయడం, భయపెట్టడం వంటి సంఘటనలు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ పై రికార్డ్ చేసి నిమిషాలలో రిపోర్ట్ చేయవచ్చునని తెలిపారు. ధర్మవరం మార్కెట్ యార్డ్ నందు ఈవీఎంలు, వివి ప్యాట్స్ పై మీకు ఎలాంటి సందేహం ఉన్న పరిశీలించుకోవచ్చునని తెలిపారు. 26 డిసెంబర్ 2022 నుండి 9 డిసెంబర్ 2023 వరకు ఫామ్-6కు సంబంధించి మొత్తం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఫారం -6 లో 145 మాత్రమే పెండింగ్ ఉన్నాయని, ఫామ్-7కు సంబంధించి పెండింగ్ ఉన్నవి 1369, ఫామ్-8కు సంబంధించి 137 పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. లక్ష ఎపిక్ కార్డులు త్వరలో జిల్లాకు రానున్నాయని పేర్కొన్నారు. వాటిని పోస్టల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫిర్యాదులపై విచారణ చేసి పరిష్కరిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటరును తొలగించకుండా చూస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా క్లెయిమ్స్, అభ్యంతరాల విషయమై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 01.01.2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఈ విషయమై రాజకీయ పార్టీల నాయకులు కూడా యువకులకు తెలియజేయాలన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేసేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకుల సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వేమయ్య యాదవ్ సిపిఐ జిల్లా కార్యదర్శి, బి శ్రీనివాసులు జనసేన పార్టీ, బి అమరా దేవేంద్ర బిజెపి పార్టీ డిస్టిక్ జనరల్ సెక్రటరీ, పి గౌస్ బాషా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ. పి గంగాద్రి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ.ఆర్డీవోలు భాగ్యరేఖ పుట్టపర్తి, రమేష్ రెడ్డి ధర్మవరం, వంశీ కృష్ణారెడ్డి కదిరి. కలెక్టరేట్ ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

# జగనన్న విదేశీ విద్యా దీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిసిసిబి చైర్ పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ అన్నాదొర, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ రఫీ, ఆయా శాఖల అధికారులు, లబ్ధిదారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 5 మంది లబ్ధిదారులకు రూ.54,40,142లు ఆర్థిక లబ్ధి చేకూరడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. అందులో ఎస్సీ సంక్షేమం కింద లండన్ లోని యూనివర్సిటీ ఆఫ్ ద ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్న సనీల్ రాజా అమీన్ అనే విద్యార్థికి 6,79,699 రూపాయలు, బీసీ సంక్షేమం కింద యూకే లోని యూనివర్సిటీ ఆఫ్ గ్లాస్గోలో చదువుతున్న కె. శ్రీ ప్రియ అనే విద్యార్థినికి 5,41,416 రూపాయలు, కజకస్తాన్లోని అల్ ఫరభి కజక్ నేషనల్ యూనివర్సిటీలో చదువుతున్న కె.హర్షిత అనే విద్యార్థినికి 4,50,000 రూపాయలు ఆర్థిక సహాయం జమ చేయడం జరిగిందన్నారు. అలాగే ఈ బీసీ సంక్షేమం కింద న్యూయార్క్ సిటీ కొలంబియా యూనివర్సిటీలో చదువుతున్న గుండం సాయి తనిష్క అనే విద్యార్థినికి 25 లక్షల రూపాయలు, ముస్లిం మైనారిటీ సంక్షేమం కింద యూఎస్ఏ లో జార్జియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ -అట్లాంటాలో చదువుతున్న మొహమ్మద్ నూరుల్లా అనే విద్యార్థికి 12,69,027 రూపాయల ఆర్థిక సహాయాన్ని జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రభుత్వం వెనుకబడిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. విదేశాల్లో చదువుతున్న విద్యార్థినీలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, అందరూ బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.జిల్లాలో జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 7 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల లబ్ధి కలగడం జరిగిందన్నారు. ఎస్సీ కేటగిరీలో యూజే.చంద్రదీప్ అనే విద్యార్థికి ఒక లక్ష రూపాయలు, ఎస్ టి కేటగిరీలో టి.వరుణ్ కుమార్ నాయక్ అనే విద్యార్థికి ఒక లక్ష రూపాయలు, ఈబీసీ కేటగిరీలో ఏ గురుసాయి మంజునాథ్, అనిల్ కుమార్ రెడ్డి.ఎం, ఓసి (జైన్) బి.మనీషాకి, కాపు కేటగిరీలో ఏ.ఓంకార్ రెడ్డి, బిసి-బి కేటగిరీలో కె. మధుసూదన్ కు లక్ష రూపాయలు చొప్పున ప్రోత్సాహకం అందించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ సందర్భంగా జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద అర్హులైన విద్యార్థులకు సంబంధించి 61,40,142 రూపాయల మెగా చెక్ ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, తదితరులు అందజేశారు.

# రెండు మండలాల సబ్జెక్ట్ టీచర్లకు ఒకే చోట శిక్షణ తరగతులు నిర్వహించాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సబ్జెక్ట్ టీచర్లకు ప్రతినెల నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు మూడు మండలాల వారికి కలిసి ఒక మండలంలో నిర్వహిస్తున్నారని, దీనివల్ల కొంతమంది టీచర్లు 50 కిలోమీటర్ల దూరం నుంచి రావాల్సి వస్తుందని, కావున రెండు మండలాలకు సబ్జెక్టు టీచర్లకు ఒకచోట శిక్షణ తరగతులు నిర్వహించాలని డిఈఓ నాగరాజుకు ఎస్టీ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూర్యుడు, రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి : ఎమ్మెల్యే

నల్లచెరువు, మేజర్ న్యూస్ : జగనన్న తోనే రాష్ట్రా భివృద్ధి జరుగుతుందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీసిద్దారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బంద్రేపల్లి- తవళంమర్రి నుండి తెల్లగుట్లపల్లి వరకు 40 లక్షల వ్యయం తో నిర్మించిన తారు రోడ్డును ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రారంబిం చారు. సర్పంచ్ స్వర్ణ లత, సింగల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రా రెడ్డి, వైస్ ఎంపీపీ నారాయణ స్వామిలు, పుష్ప గుచ్చాలు అందించి పూలమా లలు వేసి ఎమెల్యే సిద్దారెడ్డి, ఎంపీపీ రమణ రెడ్డిలకు ఘన స్వాగతం పలికా రు. పూజా కార్యక్రమం అనంతం శిలాఫల కంను ఆవిష్కరించి నూతన తారు రోడ్డును ప్రారంబించారు.ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రప్రజలు కోసం నిరంతంకృషి చేస్తు న్నారని, ఎన్నికలో ఇచ్చిన హామీలన్నీ నిరవెర్చిన ఘనత ముఖ్య మంత్రి అని నవరత్నాలు ద్వారా పలు సంక్షేమ పథకాలన్ని ఇంటి వద్దకే అందిస్తూ, ఎటువంటి అవినీతికి తావు లేకుం డా సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీచ్చి గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నీ అందు బాటులో తెచ్చిన ఘనత మన జగనన్నదని, కదిరి నియో జక వర్గంలో 135 గ్రామాలకు అప్రోచ్ రోడ్డు వేసిన ఘనత మన ప్రభుత్వందే నని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డితో నే సాధ్యంఅని, ప్రజలందరూ మరోసారి మన ముఖ్య మంత్రినీ ఆశీర్వదించాలని తెలిపారు. కార్యక్రమంలో యువ నాయకులు సానే హరినాథ్ రెడ్డి, నాసు నర సింహులు, జే.సి.యస్ కన్వీనర్ రాజశేఖర్, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, సింగల్విండో డైరెక్టర్ ఆదిమూర్తి, రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.





## రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకొస్తున్న అధికారిని సస్పెండ్ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : హైకోర్టు ఆర్డర్ ఉన్న దళితుల ఇళ్ల స్థలాలకు అడ్డుపడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న రూరల్ సీఐ రామకృష్ణారెడ్డిని సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ బుధవారం జిల్లా అడిషనల్ ఎస్పీ ని కోరారు. ఇళ్ల స్థలాల కోసం పోరాడు తున్న ఎమ్మార్పీఎస్ నాయకులకు తీవ్ర నష్టం కలిగించి మానసిక క్షోభ కు గురిచేసి ఇబ్బంది కలిగిస్తున్న మాదన్న , వైసీపీ నాయకులు అక్కంపల్లి సర్పంచ్ లింగామయ్య , అర్జున్నప్ప , వైసీపీ నాయకులు, ఆర్ఎంపీ డాక్టర్ శీనా ని, ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ, లేని పక్షములో నగర బంద్ నిర్వహిస్తామని బిసిఆర్ దాస్ హెచ్చరించారు.

**ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్**

కురుగుంట గ్రామ పంచాయతీలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించిన ఇళ్ల స్థలాల విషయంలో హైకోర్టు ఆర్డర్ ను అమలు చేస్తామని అనంతపురం తాసిల్దార్ విజయ్ కుమారి తెలిపారు. బుధవారం ఆమె కురుగుంటలోని ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షా శిబిరానికి చేరుకొని ఎమ్మార్పీఎస్ నాయకుల కేటాయించిన స్థలంలో వేసిన దిమ్మెలను తీసివేయిస్తామని, ఉన్నతాధికారులతో మాట్లాడి, ఆ స్థలంలో సర్వే చేయించి , కోర్టు ఆర్డర్ ను అమలు చేస్తామని తాసిల్దార్ చెప్పారని బి సి ఆర్ దాస్ తెలిపారు.

## అదనపు ఆదాయం కోసం చివరి అవకాశం సద్వినియోగం చేసుకోండి

రొళ్ల, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో అగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర మండలం చెట్లు ఉన్న రైతులు అదనపు ఆదాయం కోసం ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీటి ఎఎఫ్ ఏకలజీ ఫీల్డ్ సూపర్ వైజర్ రమేష్ పత్రిక ప్రకటన లో తెలిపారు.మీ యొక్క పల్లెల్లో ఇప్పటివరకు నియోజకవర్గం లో 1095 మంది మంది యొక్క జియో టాగ్ చేసాము. అవసరమైన డాక్యుమెంట్స్ అనగా ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పట్టా పాస్ బుక్ లేక వన్ బి, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో ఇచ్చారు. ఇంకా ఆన్ బోర్డ్ కానీ ఎవరైనా రైతులు ఉంటే దయచేసి మాకు తెలియజేయండి. ఈ అవకాశం కేవలం ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే ఉంటది . కొత్త రైతులు ఎవరైనా ఈ ప్రోగ్రాం గురించి అడిగితే మీరు ఈ విధంగా వారికి తెలియజేయండి .ఏమనగా. ఏఎఫ్ ఎకలజీ ఆర్డీటి వారు కర్బనా ఇందన మధనం ప్రాజెక్ట్ అనగా గాలి లో ని కార్బన్ డై ఆక్సిడ్ ను చెట్లు పిల్చుకొని గాలి కాలుష్యమును తగ్గిస్తాయి. పరిశ్రమ ల నుండి వచ్చే కాలుష్యం ను చింత,మామిడి, సఫోటా, జామ, ఉసిర తదితర చెట్లు ఇలా పరిశ్రమ లవనలను నష్టం ను అరికట్టి రైతులకు మేలు చేయడానికి నెదర్లాండ్ దేశానికీ సంబందించిన రాబో బ్యాంకు వారు 2018నుండి అర్హులు గల చీని, మామిడి, చింత, జమ, సఫోటా గల రైతు ల చెట్లు సర్వే చేసిన 20 సంవత్సరాలకు వారికీ వారి చెట్లలో కార్బన్ ను బట్టి అదనపు ఆదాయం అనగా డబ్బులు మీ బ్యాంకు ఖాతా లో వేస్తారు కాబట్టి అర్హులు గల రైతులు సర్వే కోసం మీరు ఎటువంటి అమౌంట్ ఇవ్వవలసిన అవసరం లేదు. కేవలం మీ భూమి పాసుబుక్, ఆధార్, బ్యాంకుపాసుబుక్, రైతు ఫోటో జిరాక్స్ ఇవ్వవలసి ఉంటుంది.ఆసక్తి ఉన్న రైతులు ఈ నెంబర్ కు కాల్ చేసి 7799588543 వివరాలు తెలుసుకోవాలన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వానికి అంగన్వాడీల పట్ల కర్కశం తగదు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : తమకు సరియైన వేతనం అందించి, మిగిలిన న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత తొమ్మిది రోజుల నుంచి సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అంగన్వాడీల పట్ల కర్కషత్వం తగదని సిఐటియు అనుబంధ సంస్థ ఏపీ అంగన్వాడి అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, శ్వేత నాగు మండిపడ్డారు. బుధవారం స్థానిక రిజిస్టార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ఉరవకొండలో చేపట్టిన దీక్ష కొనసాగుతోంది. దీక్షా శిబిరం వద్ద ఉంటావార్పు నిర్వహించి ఒక్కడే భోజనాలు చేసి వినూత్న నిరసన చేపట్టారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని తేల్చి చెప్పారు. త సిపిఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి అంగన్వాడిల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు జ్యోతి, నాగమణి, వరలక్ష్మి, ఝాన్సీ, రంగమ్మ, తులసి బాయ్, చాముండేశ్వరి, సరస్వతి పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ముగ్గురు వైద్యుల నియామకం

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నూతనంగా ముగ్గురు వైద్యులను నియమించినట్లు ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నూతన నియామకాల లో భాగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ముగ్గురు వైద్యులను కేటాయించి ఉత్తర్వులను బుధవారం రాత్రి జారీ చేశారని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా గ్యాస్ట్రో ఎంట్రాలజీ విభాగానికి డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ నారాయణరెడ్డి లను నియమించారని, కార్డియాలజీ విభాగానికి డాక్టర్ సునీల్ కుమార్ నియమించారని ఆయన తెలిపారు. దీంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు.

# ఐదు రాష్ట్రాలలో పేరు మోసిన అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- రూ. 15 లక్షల విలువ చేసే 23 తులాల బంగారు, 2 కేజీల వెండి ఆభరణాలు స్వాధీనం
- 5 రాష్ట్రాలలో ఇతనిపై సుమారు 80 కి పైగానే కేసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : లికన్ అశోక్ కులకర్ణి ఏ సచిన్ మానే, తండ్రి తెలియదు, నౌరంగి ఆశ్రమము, పండరీపూర్, సోలాపుర్ జిల్లా, మహారాష్ట్ర స్టేట్. ఇతను రాత్రి పూట తాళం వేసిన ఇళ్లలో తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నాడు. అనంతపురం, గుంతకల్లు, ఆలూరులలో చోరీలు చేశాడు. వీటితో పాటు ఇతను పాత నేరస్తుడు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాలలో సుమారు 80 కి పైగా దొంగతనాలు చేశాడు. కర్నాటకలోని మూడు కేసుల్లో శిక్షలు కూడా అనుభవించాడు. ఇతనిపై వారంట్లు పెండింగులో ఉన్నాయి. ఇటీవలే జైలు నుండీ బయటికొచ్చి మళ్లీ పాత పంథా కొనసాగించాడు. ఈక్రమంలోనే అనంతపురం, గుంతకల్లు, ఆలూరులలో చోరీలు చేశాడు.

**అరెస్ట్ వివరాలు:** జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు పక్కారాబడిన సమాచారంతో అనంతపురము డి.ఎస్.పి ప్రసాద రెడ్డి పర్యవేక్షణలో అనంతపురము మూడవ పట్టణ సి.ఐ ధరణి కిషోర్, సిసిఎస్ సి.ఐ జి.టి నాయుడు, గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సైలు గోపాలుడు, నాగరాజుల ఆధ్వర్యంలో హెచ్




సి లు శ్రీధర్, శ్రీనివాసులు పిసిలు ఫరూక్, రంజిత్, బాలకృష్ణ, దాస్ లు బృందంగా ఏర్పడి అనంతపురము టౌన్ లోని రైల్వే స్టేషన్ వద్ద నిందితుడిని 20.12.2023 వ తేదీ ఉదయం అరెస్టు చేశారు

ప్రశంస : ఐదు రాష్ట్రాలలో పేరు మోసిన దొంగను అరెస్టు చేసిన అనంతపురము మూడవ పట్టణ సి.ఐ ధరణి కిషోర్, సిసిఎస్ సి.ఐ జి.టి నాయుడు, గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సైలు గోపాలుడు, నాగరాజుల ఆధ్వర్యంలో హెచ్‌సి లు శ్రీధర్, శ్రీనివాసులు పి సి లు ఫరూక్, రంజిత్, బాలకృష్ణ, దాస్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నెలగొండ గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మం డలం నెలగొండ గ్రామ సర్పంచ్ పాటిల్ భాగ్యమ్మ, భర్త జయరామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా మహిళా అక్క చెల్లెమ్మలు ఎమ్మెల్యేకు భారీగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ముందుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి, ఎంపీపీ మాధవి, జడ్పిటిసి కదిరప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ లు రామలింగప్ప, జింకల రామాంజనేయులు, వైఎస్సార్ సిపి గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకులు మంజునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు ఎద్దుల శంకర్, మల్లికార్జున శాస్త్రి, సింగిల్ విండో అధ్యక్షులు సుంకిరెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు సోమిరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆ గ్రామ నాయకులు ఆ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం అందజేత** : గడపగడపలో భాగంగా గుంతకల్లు మండలం నెలగొండ గ్రామం కు చెందిన వాల్మీకి సుధాకర్ దివ్యాంగుడైన ఆయనకు ఆరోగ్య పరిస్థితి బాగాలేకపోవడంతో, ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి వారి ఆర్థిక పరిస్థితి చూసి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌తో పాటు పటేల్ జయరాం రెడ్డి, మరియు ఆ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## పశు వైద్య శిబిరం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కమ్మయ్య గారి పల్లి గ్రామం నందు జిఎంఆర్ రక్ష అకాడమీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతిమశిక్ష న లేగ దూడలు నటల నివారణ విడుదల గోరాములకు ఎక్స్రేస్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి డాక్టర్ పురుషోత్తం రెడ్డి, గోపాల్ మిత్రులు జనార్దన్ రెడ్డి, గంగయ్య, జిఎంఆర్ సిబ్బంది శాంతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు ఇవ్వమని ధర్నా చేస్తే అరెస్ట్ చేస్తారా.? : టిడిపి నాయకులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ముఖ్యంగా రైతుల కోసం మొదటి నుంచి పోరాడుతున్న కేశవ్ ను రాజకీయాల చేస్తున్నారని విశ్వేశ్వర్ రెడ్డి ప్రతిసారి చెప్పడం మంచి పద్ధతి కాదని, పదేపదే దుష్ప్రచారం చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కి మండల తెలుగుదేశం నాయకులు హితువు పలికారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు ఎవరు మంచి చేస్తున్నారు, ఎవరు చెడు చేస్తున్నారు రైతులకు తెలుసా అని రైతుల పక్షపాతి కేశవ్ ని, ముందు జాగ్రత్తగా రెండు నెలల నుంచి డిసెంబర్ కు నీళ్లు కాలువలకు నిలిచిపోతున్నాయని అధికారులకు రైతులకు చెప్పడం జరిగిందని కానీ వైఎస్ఆర్సిపి నాయకులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా నీటిని బంద్ చేయడం పద్ధతి కాదని విడపనకల్లు రైతులు వందల ఎకరాల్లో మిర్చి పంట నష్టపోతారని టిడిపి ప్రభుత్వంలో 2016 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వంలో కాలువలకు నీళు నిలిపివేయడంతో కేశవ్ పోరాడి ఫిబ్రవరి వరకు నీరు ఇచ్చిన ఘనత కేశవ కి చెందుతుందని కానీ వైఎస్ఆర్సిపి నాయకులకు మాత్రం మంత్రి రామచంద్ర రెడ్డి పుంగనూరు కు1000 క్యూసెక్కుల తీసుకపోవడానికి నీళ్లు ఉన్నాయి కానీ రైతులకు 100 క్యూసెక్కుల ఇవ్వడానికి నీళ్లు లేవునీ అధికారులు అంటున్నారని దీనికి వైసీపీ నాయకులు వత్తాసు పలుకుతు న్నారని, రైతులకు నీళ్లు వదలక పోవడంతో రైతులు, ఎమ్మెల్యేకేశవ్ రోడ్డుపై ధర్నా చేస్తే ఒక్క అధికారులు కూడా రాకపోగా పోలీసులతో అరెస్ట్ చేయిస్తారని, వైఎస్ఆర్సిపి నాయకులు మాత్రం టిడిపి నాయకుడే నీళ్ళు ఇవ్వకుండా అడ్డుపడుతున్నాడని వైఎస్ఆర్సిపి నాయకు లు రాజకీయాలు చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని అంతేగాక విశ్వేశ్వర రెడ్డి వ్యాసాపురం, నింబగల్లు రైతులను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నారని కానీ కాలువను శుభ్రపరిస్తే నింబగల్లు, వ్యాసాపురం రైతులు కూడా 30క్యూసెక్కుల నీళ్లు ఇచ్చిన వారు కూడా పంటలు పండించుకోవచ్చని మిగిలిన నీటిని విడపనకల్లు మండలానికి తీసుకు పోవచ్చని కానీ ప్రభుత్వము కాలువలను శుభ్రపరచడం లేదని, నీటిని వదలకుండా రాజకీయాలు చేస్తున్నారని కేశవ్ ఫ్యాక్షన్ నాయకు డు అంటున్నారని, రాంపురం ఫ్యాక్షన్ గ్రామం చేశాడని చెప్తున్నారని అని రాంపురంలో ప్రతి ఒక్కరూ రైతులు పంటలు పండించుకొని ప్రశాంతగా జీవిస్తున్నారని, అలా మా నాయకుడు ఆ గ్రామాన్ని తీర్చిదిద్దారని అంతేగాక వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల నుంచి బెలుగుప్ప చెరువులకు ఒక్కసారైనా పూర్తిగా నీటితో నించార ఆని సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, త్రివేది నాయుడు, ప్రతాపరెడ్డి, తిప్పేస్వామి పాల్గొన్నారు.



# అగళిలో భిక్షాటనతో అంగన్వాడీ వర్కర్ల నిరసన



అగళి మేజర్ న్యూస్: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ అగళి పట్టణంలో అంగన్వాడీ వర్కర్లు కార్యకర్తలు బుధవారం భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అగళి లోని మెయిన్ బజార్లో ని పలు దుకాణాల వద్దకు వెళ్లి అంగనవాడి టీచర్లు చీర కొంగు పట్టుకొని బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చకపోతే తమకు చివరికి ఇదే గతి అని తెలిపారు. అంగనవాడి వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయడంలో ప్రభుత్వం అలసత్వం చేయడం సరైనది కాదన్నారు. ఈ భిక్షాటనలో వెంకమ్మ, జయమ్మ,రమామణి, శిల్ప, నరసమ్మ,భాగ్యమ్మ, రంగమ్మ,రమాదేవి, అనీత లక్ష్మీ శ్రీదేవి,సుధారాణి,లక్ష్మీ, మంజమ్మ,పుట్టతాయమ్మ అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు నోచుకోని దళిత కాలనీ..

## – ఎక్కడి మురుగునీరు అక్కడే దోమల వీరవిహారం వ్యాధుల విజృంభన



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దాసేగౌడనపల్లి గ్రామంలో దళిత కాలనీలో రోడ్లపై మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెద జల్లుతుంది. డ్రైనేజీలు లేక మురుగు నీరంతా రోడ్లపై చేరడంతో దళిత కాలనీలో పారిశుద్ధ్యం పడకేసింది. ఎక్కడపడితే అక్కడ జనావాసాల మధ్య చెత్త దిబ్బలు ఉన్నాయి. ప్రజలకు ఇంటింటికి మరుగుదొడ్లు లేనందున చెత్త దిబ్బల్లోనే మలమూత్ర విసర్జన చేస్తున్నారు. ఈగలు దోమలు పెట్రేగడంతో లోపించిన పారిశుధ్యం,దుర్వాసనలతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామంలో పారిశుద్ధ్యని మెరుగు చేయడానికి ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోవడం లేదు. విష జ్వరాల బారిన పడిన రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయాలని దళిత కాలనీవాసులు కోరుతున్నారు.

# చలో విజయవాడకు తరలిరండి

## – ఏపీ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబిలేసు పిలుపు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చే సంవత్సరం జనవరి 31 ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే చలో విజయవాడకు జిల్లా వ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబిలేసు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఎన్జీవో హెూమ్లో చలో విజయవాడ కరపత్రా లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది ఓబిలేసు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉందని, ఎన్నికలప్పుడు రాజకీయ పార్టీలు మాదిగలకు ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో ఓటు వేయించుకుని అధికారంలోకి హామీని అమలు చేయకుండా మోసం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద మాదిగలకు మూడు ఎకరాల్లో భూములు ఇవ్వాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలో 21 అసెంబ్లీ, నాలుగు పార్లమెంట్ సీట్లు మాదిగలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎంసీ కుళ్లాయప్ప, జిల్లా అధ్యక్షులు తాడిపత్రి శ్రీనివాసులు, జిల్లా ఇన్చార్జ్ కోటంక మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, యువజనసే జిల్లా అధ్యక్షులు నరేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆదిశేషు, పాపిరెడ్డిపల్లి శీనా, నరసింహులు, ఆంజినేయులు, వెంకటరాముడు, పెద్దన్న, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి విద్యార్థులకు

# గ్రూప్ 2 స్టడీ మెటిరియల్స్ పంపిణీ..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లా వ్యాప్తంగా వాల్మీకి, బోయ సామాజిక వర్గానికి చెందిన డిగ్రీ ఉత్తీర్ణత సాధించి గ్రూప్ 2కు సన్నద్ధమయ్యే విద్యార్థులకు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మోడల్ టెస్ట్పేపర్లు, స్టడి మెటిరియల్స్ పంపిణి చేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు డా. ఆర్సి అక్కులప్ప ప్రధాన కార్యదర్శి ఏ.చైతన్యకుమర్, కోశాధికారి జి.పవన్ కుమర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఈ అవకాశం ఉందన్నారు. ప్రిలిమ్స్ మోడల్ టెస్ట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెటిరియల్ అందచేయడం జరుగుతుందని, అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 23 లోపు వివరాలను సెల్ నెం. 9440774519, 8309090406కు తెలియజేయాలన్నారు. విద్యార్థులు డిగ్రీ మార్కుల జాబితా, కుల ధృవీకరణ జిరాక్స్ కాపీలను పై నెంబర్లకు వాట్సాప్లో వారు తెలిపారు.

# రాయలసీమ జిల్లాల్లో విద్యార్థుల అన్ని రకాల పీజులు రద్దు చేయాలి

## – ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్



మడకశిర మేజర్ న్యూస్ : వరుణుడి జాడ లేక నిత్యం కరువుతో సహజీవనం చేస్తూ విద్యనభ్య సిస్తు వస్తున్న వెనుక బడ్డ రాయలసీమ జిల్లాల్లోని విద్యార్థులకు సంబంధించిన అన్ని రకాల ఫీజులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు .బుధవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఐదవ జిల్లా మహాసభలు ఘనంగా జరిగాయి. తొలుత పట్టణంలో అంబెద్కర్ విగ్రహానికి పూల మాలవేసి ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి , రాజీవ్ గాంధీ కూడల్ల , మీదుగా అమరపురం బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం వైఎస్ఆర్ కూడలి లో విద్యార్థుల ను ఉద్దేశించి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడు౼హ వెనుక బడ్డ , రాష్ట్ర సరిహద్దు లో వుంటున్న మడకశిర లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల , ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టళ్లలో మౌలిక సదుపా యాలు మెరుగు పరచి మెస్ , కాస్మోటిక్ చార్జీ లు పెంచాల్సిన అవస్యకత ప్రభుత్వంపై వుందన్నారు. భవిష్యత్ లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం కై ఈ మహాసభ లో తీర్మానం చేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలు పై అలుపెరగ కుండా నిరంతరం ఎస్ ఎఫ్ ఐ పోరాటం చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగార్జున, బాబ్ జాన్, ఈరేష్, పవన్, దాము, హరి, వంశీ వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

## – కలెక్టరేట్ ఎదుట కొనసాగిన మొదటి రోజు సమ్మె



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ ఎస్ ఏ జెఏసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ వద్ద బుధవారం తొలి రోజు సమ్మె నిర్వహించారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని నిరసనలతో హెూరెత్తించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి కార్యాలయం మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా ఎస్సీ ,ఎస్టీ ప్రధానోపాధ్యాయులు, మండల అధికారులు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తారా చంద్ర నాయక్ ,గురు ప్రసాద్, అర్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర, యుటిఎఫ్ నాయకులు రమణయ్య, లింగమయ్య జయ చంద్రారెడ్డి, గిరిజన ఉపాధ్యాయ జిల్లా కార్యదర్శి రవీంద్ర నాయక్, సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మద్దతు తెలిపారు. ఈ కార్యమములో మనోహర్ ,సిఆర్పి నాయకులు అంజన్ రాజు ,మోహన్ బాబు, రామాంజనేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్ రెడ్డి దాదు, విష్ణు, మండల్ లెవెల్ అకౌంటెంట్ రామ్మోహన్ అనిల్ వినయ్, మెసెంజర్ అరుణ కుంటప్ప ,లింగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళపై నిలబడి అంగన్వాడీల నిరసన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :
తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గత పది రోజుల నుండి అంగన్వాడి కార్యక ర్తలు, ఆయాలు నిరస న చేపడుతున్న ప్రభు త్వం ఇంతవరకు స్పందించలేదని సిఐ టియు నాయకులు వారికి మద్దతు నిచ్చా రు. కనీస వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చి, పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అంగ న్వాడీలో రోజుకో నిరస న తెలుపుతున్న, ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని వారు ప్రశ్నించారు. అందులో భాగంగా బుధవారం ఎం బి క్రాస్ నందు గల సిడిపిఓ ఆఫీస్ ముందు, అంగన్వాడి సిబ్బంది కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు, సమ్మెలో కొనసాగు తామని వారు డిమాం డ్ చేశారు. పక్క రాష్ట్రంలో ఇస్తున్న వేతనాలు కూడా ఎందుకు ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని సిఐటి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, శ్రీరా ములు, రమణ, లక్ష్మీ నారాయణ, కుల్లా యప్ప, అంగన్వాడి ప్రతినిధులు, రంగమ్మ, మణిమాల విమలమ్మ, ఆదిలక్ష్మి, ఆశీర్వా దమ్మ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పట్ల

# ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..

నల్లమాడ, మేజర్ న్యూస్ :
ఉపాధ్యాయుల సమ స్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఏపీ టిఎఫ్ జిల్లా1938 ఉపాధ్యా య సంఘం నాయ కులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బడా హరిప్రసాద్ రెడ్డి కాల్వ సురేంద్రలు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ కేజీబీవీ ఎమ్మార్పీల లో పనిచేసే ఉపాధ్యా యులకు ఇతర బోధ నేతర సిబ్బందికి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించక పోవడం చేత అప్పుల పాలు కావడం ఇంటి అద్దెలు చెల్లించడం కిరాణా షాపుల వారి వద్ద నుంచి ఛీద్క రింపులకు గురికా వాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వీరికి ప్రతినెల జీతాలు చెల్లిస్తున్నామని ప్రభు త్వం గొప్పలు చెప్పు కుంటూ తప్ప ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల పరిష్కరిం చడం లో చిత్తశుద్ధి లేదన్నారు. ప్రభుత్వం కన్ను ఉప్పు కలిగే వరకు ఉద్యమాల కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. ప్రభుత్వ జీ ఓ ప్రకారం 2014 జూన్ 2వ తేదికి ముందు చేరిన ఉద్యోగులు అందరిని రెగ్యులర్ చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. వేతనం తో కూడిన మెడికల్ లీవ్ లు మంజూరు చేయాలి. అలాగే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామక క్రింద ఉద్యోగం ఇవ్వాలి. పదవి విర మణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి. రిటైర్మెం ట్ గ్రాట్యూటీ రూ.10లక్ష లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పాల్గొ న్నారు.



## భిక్షాటన చేస్తూ అంగన్‌వాడీల నిరసన



తనకల్లు, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల సాధనలో రాష్ట్ర ప్రభుత్వము అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ బుధవారం అంగన్వాడి కార్యకర్తలు వినూత్నంగా బిక్షాటన చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ పరమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమిం చుకోబోమని తెలిపా రు. తమ డిమాండ్లను వెంటనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బిట్స్ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం నుండి బస్టాండ్ వరకు ప్రతి అంగళ్లకు తిరుగుతూ బిక్షటన చేపట్టారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చా లన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26,000, పెన్షన్ అమలు చేయా లని, ఉద్యోగ విరామం వయసు 62 సంవత్స రాలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా మా డిమాండ్లను సాను కూలంగా స్పందిం చి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివన్న, వేమన్న, అంగన్వాడి యూని యన్ నాయకురాలు భాగ్యమ్మ లతోపాటు అంగన్వాడి, కార్య కర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ మండల కమిటీ ఎన్నిక

అమడగూరు, మేజర్ న్యూస్ : రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయ అవరణంలో బుధవారం పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి షేక్ మున్న అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కార్యదర్శి నాగన్న హాజరయ్యారు. అమడగూరు మండ లంలో నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగిం దన్నారు. అమడగూరు మండల కార్యదర్శిగా యం. శ్రీనివాసులు ను ఏకగ్రీవంగా ఎన్నుకొని,కమిటీ సభ్యులుగా మంజునాథ్,వెంకటేష్,నరసింహులు,కుల్లయప్ప,శ్యామల,వెంకట్ నారాయణను నియ మించడం జరిగింద న్నారు.నూతన మండల కమిటీలో ఎన్నికైన వారికి నాగన్న శుభాకాంక్షలు తెలి యజేసి పార్టీ సిద్ధాం తాలు సలహాలు సూచ నలు క్షుణ్ణంగా వివరిం చారు. అలాగే మండ లంలో జరుగుతున్న అవినీతి అరాచకాలను ప్రశ్నించాలని,నీరు పేదల కోసం పాటు పడాలని,పార్టీని మరిం త బలోపేతం చేయా లని వారికి సూచిం చారు.ఈ కార్యక్ర మంలో రాయలసీమ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుగుణమ్మ,శివమ్మ,రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షు లు అరుణ్ కుమార్, రాజేష్, మణి, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభలో గుండుమల



మడకశిర మేజర్ న్యూస్ : విజయనగరం జిల్లాలోని పోలిపల్లి లో జరిగిన బుధవారం యువ గళం ముగింపు సభలో మడకశిర తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ సమన్వయ కర్త గుండుమల తిప్పేస్వామి , శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి హాజరైయ్యారు. వీరితో పాటు రొల్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాసిరెడ్డి ,మడకశిర పట్టణ అధ్యక్షులు మనోహర్ , నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కృష్ణమూర్తి ,ప్రధాన కార్యదర్శి ఈరన్న ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బాలకృష్ణ , క్లస్టర్ ఇంచార్జ్ భరత్ ,నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత..



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక తపోవనం అల్లూరి సీతారామరాజు కాలనికి చెందిన ఫాస్టర్ జోసఫ్, సుస్మితల ఆహ్వానం మేరకు బుధవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జనసేన పార్టీ రాయల సీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఏసుప్రభు లోకరక్షకుడని ఆయన చూపిన మార్గం సదా ఆచరణీయం ఏసుప్రభు పుట్టినరోజు అయిన క్రిస్మస్ శాంతి సంతోషాలు ప్రేమ త్యాగాలకు చిహ్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయం

**రోళ్ల, మేజర్ న్యూస్ :** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి నీ చేయడమే నా ధ్యేయంగా ఉందని సినీ దర్శకులు ధనరాజు పేర్కొన్నారు. బుధవారం అయిన మడకశిర గుడిబండ రోళ్ల మండలాల్లో పర్యటన చేశారు.వైకాపా నాయకులతో సమావేశమయ్యారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ని చేసుకోవాలని సూచించారు. మడకశిర నియోజకవర్గ టికెట్ ఎవరికి వచ్చిన నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థిని గెలిపించుకొందామని తెలిపారు. తనకు కూడా ఒక అవకాశం కల్పించాలన్నారు. పార్టీ అధిష్టానం దృష్టికి తన అభ్యర్తిత్వాన్ని తీసుకెళ్లినట్లు ధనరాజు తెలిపారు. పార్టీ అధిష్టానం కూడా తన అభ్యర్థిత్వానికి సుముఖంగా ఉందన్నారు. తనకు ఓటు ద్వారా మద్దతు గా నిలిచి తనను ఎమ్మెల్యే గా గెలిపించుకోవడానికి ఆశీర్వాదించాలన్నారు.



# సాంఘిక సంక్షేమ హాస్టళ్లను గాలికి వదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

**– అనంత కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ధర్నా**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అనంత కలెక్టరేట్ వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం వేలాది మంది విద్యార్థులతో మహాధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజాన్సన్ బాబు , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్యలు రానివ్వనని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థి సమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు ఒక కోటి 70 లక్షలు కాస్మోటిక్ ఛార్జీలు పెండింగ్లో ఉన్నాయి అవి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలను 1400 నుంచి 1800 కు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో చాలా పాత పద్దాయి కొన్నిచోట్ల కూలిపోవడానికి కూడా ఉన్నాయి తక్షణమే నూతన భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. హాస్టల్లో మరమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసింహయాదవ్ వెంకట్ నాయక్ ,ఆంజనేయులు ,వంశీ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా మహేష్ మంజు వినోద్ చందు , వేణు ,నవీన్ సిద్ధు ,శివ ,విశ్వ హరుణ్ రషీద్ ఆనంద్ ,ఏఐఎస్ఎఫ్ నాయకులు శాంతిరాజ్, పవన్ ,అఖిల్, ప్రదీప్ పాల్గొన్నారు.

## తొమ్మిదవ రోజు అంగన్వాడీల వంట వార్పు



శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు చేసుకొని నిరసన వ్యక్తం చేసిన అంగన్వాడీలు డిమాండ్ల పరిష్కార సాధనకై తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ తొమ్మిదవ రోజు వంట వార్పు నిర్వహించారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను విరమించబోమని తెలియజేశారు. వారికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి మద్దతు మాట్లాడుతూ.... ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి మంత్రులకు ఎవరికీ కూడా చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. వైకాపా మంత్రులు అంగనవాడి కార్యకర్తలను బెదిరిస్తున్నారన్నారు. మీరు ఉద్యోగాలకు వెళ్లకపోతే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. ముఖ్యమంత్రికి సూటిగా ఒక ప్రశ్న నీవు రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు పాదయాత్ర చేశావు అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ దగ్గరకు వెల్లావన్నారు. మీరు ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు సమస్యలు పరిష్కరించకపోతే మీకు ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. మీ ప్రభుత్వానికి గద్దె దింపి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సిపిఐ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.... వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగనవాడి వర్కర్ల జీతాలు పెంచుతాము అద్దె భవనాలు లేకుండా సొంత భవనాలు కడతాం, నాణ్యమైన భోజనం పెడతామని చెప్పిన ఈ ప్రభుత్వం తొమ్మిది రోజులుగా అంగనవాడి కార్యకర్తలు రోడ్డెక్కితే ప్రభుత్వం అడ్డగోలుగా సచివాలయం ఉద్యోగాలతో బిగాలు పగల కొట్టించడం అనేది దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిని సి.పి.ఐ తరపున డిమాండ్ చేశారు.కచ్చితంగా ఈ తొమ్మిది డిమాండ్లను పరిష్కరించాలి లేకుంటే సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంగనవాడి సమస్యలను ప్రత్యక్షంగా పోరాడడానికి సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్ ,చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు మండల కార్యదర్శి మునిస్వామి, సిపిఐ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ,బయన్న విజయ్ దుబ్బన్న దైవత్వం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించాలి

బుక్కపట్నం మేజర్ న్యూస్ ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం స్వత్వరమే అమలు పరచాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది.. ఏపియుఎస్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు ఏ చంద్రబాబు ప్రధాన కార్యదర్శి కే సురేష్ బాబు మాట్లాడుతూ సమగ్ర శిక్షలను ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి హెచ్ ఆర్ పాలసీ సౌకర్యం కల్పించాలి సమాన పనికి సమాన వేతనం మినిమం టైం స్కేల్ ఇవ్వాలి హెచ్ ఆర్ఎ డిఎ అమలు చేసి వేతనాలు ఇవ్వాలి సమగ్ర శిక్షలోని ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు పదిలక్షల బెనిఫిట్స్ కల్పించాలి పదవి విరమణ 62 సంవత్సరాలకు పెంచాలి మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్స్ ఇవ్వాలి కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి... ఎక్స్ రేషియో కూడా పెంచాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.



## భవాని రవికుమార్ ఇంటికి విచ్చేసిన శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ ప్రధాన అర్చకులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో జరిగిన శబరిమల అయ్యప్పస్వామి వారి పూజ కార్యక్రమం కి విచ్చేసిన శబరిమల అయ్యప్పస్వామి వారి ఆలయ ప్రధాన అర్చకులు దామోదరన్ కుట్టిన్‌ని జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు భవానీ రవికుమార్ తేనేటి విందుకు ఆహ్వానించారు. భవానీ రవికుమార్ ఆహ్వానం మేరకు ఆయన స్వగృహానికి అలాగే నూతనంగా నిర్మిస్తున్న జనసేన పార్టీ కార్యాలయానికి వెళ్లి పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని అలాగే భవానీ రాజకీయ రంగం లో ఉన్నతమైన స్థాయి లో ఉండాలని వారి కుటుంబసభ్యులు సంతోషంగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్షాదారులు (గురు స్వామి ) రంగా చారులు, అయ్యప్ప స్వామి భక్తులు, జనసేన పార్టీ నాయకులు సంపత్ రాయల్, మధు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల రాజకీయ సమన్వయ సభకు తరలి రండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే నెల జనవరి 20న కడప జిల్లాలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల సమన్యాయ సభకు జిల్లా వ్యాప్తంగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మాదిగ సమన్యాయ సభ కరపత్రాలను ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంజన ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుదర్శన్, జిల్లా గౌరవ అధ్యక్షులు హనుమంతు, అనంతపురము జిల్లా మున్సిపాలిటీ కాంట్రాక్టు వర్కర్స్ అధ్యక్షులు అజయ్ బాబు, జి వి ఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, గుత్తి మండల అధ్యక్షులు అదవి రాముడు, గుత్తి మండల ఉపాధ్యక్షులు లాలెప్ప, గుత్తి మండల కార్యదర్శి కరీడికొండ శివ తదితరులు పాల్గొన్నారు.

